



ప్రపంచ కార్టూన్ల ప్రత్యేక సంచిక

DECEMBER 1997

## ఇలా నవ్వండి....

చైనీస్ కార్టూనూడుల్స్ - 2, నవ్విస్తే మిలియన్ 'యన్స్' -6, గీత - రాత - 10, కాలుష్యంపై కార్టూన్ యుద్ధం - 12, 'విన్స్' కార్టూన్స్ - 18, ఈ శతాబ్దం మీద చెరగని 'చిత్రం' -21 ఇంటర్నేషనల్ మ్యూజియం ఆఫ్ కార్టూన్ ఆర్ట్ - 24, సీరియస్‌గా నవ్వండి-26, బాపుతో ఒకరోజు 31, జపాన్‌లో శ్రీధర్-32, నవ్వులాటలు - 34, యాభై ఏళ్ల కార్టూన్ - 40, మోహన్ యానిమేషన్ - 42, నవ్వు అంటే - 45, నాకీ హిస్ట్‌లో కార్టూన్ సందడి - 52, తుంటర్వ్యూ - 62, మహాఘోరతం - 65, స్మైల్ ప్లీజ్ - 72





# స్మైల్

ప్రపంచ కార్టూన్ల ప్రత్యేక సంచిక

# S M I L E

*by*

SYAM MOHAN

Cover Cartoon
**BAPU**


Back Cover
**SALVADOR DALI**
(The persistence of Memory 1931)
Museum of Modern Art, New York

*For 'more' about 'SMILE'*
SYAM MOHAN
Plot No.134, IInd Floor,
Subhashnagar, Srinagar Colony,
Hyderabad - 500 073.

***With Courtesy :***


★ epd-ENTWICKLUNGSPOLITIK, Frankfurt ★ INTERNATIONAL CARTOON FESTIVAL KNOKKE-HEIST, Belgium ★ THE YOMIURI SHIMBUN, Japan ★ 200 CARTOONS FROM CHINA, China ★ Philplief CATS REVENGE, Britain ★ JOKING ASIDE, Progress Publishers, Moscow ★ The Salvador Dali Museum, Tate Gallery, London ★ HOUSE OF HUMOUR AND SATIRE, Balgaria ★ A LITTLE WORLD OF HUMOUR by Mario, India


**Rs. 18/-**





# చైనీస్ కార్టూనూడుల్స్

చైనీస్ కార్టూన్లు భలే తమాషాగా వుంటాయి. దాదాపుగా చైనా కార్టూనిస్టులంతా క్రోక్విల్ నిబ్స్‌తో మాత్రమే కార్టూన్లు గీస్తారు. ఎవరూ బ్రష్‌లు వాడరనుకుంటా... వీరి కార్టూన్లు సన్నని గీతలతో చిన్న పిల్లలు గీసినట్టుగా వుంటాయి. అయితే హ్యూమర్‌కేమీ లోటు లేదు.. బ్రహ్మాండంగా నవ్విస్తాయి.












嚴平亞
Yan Pingya







徐鵬飛




張中道
Zhang Zhongdao





## చైనీస్ కార్టూనాడుల్స్



# ఈయన కార్టూన్స్ అంటే హిట్లర్ కే దడ..

రెండవ ప్రపంచ యుద్ధం జరుగుతోంది. హిట్లర్ చాలా బిజీగా బాంబులతో ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్నాడు. అదే సమయంలో హిట్లర్ యుద్ధోన్మాదం మీద ఎడా పెడా కార్టూన్ మిస్సైల్స్ కురిపించి హిట్లర్‌ని ఉక్కిరిబిక్కిరి చేశాడు కార్టూనిస్టు డేవిడ్‌లో.

కార్టూన్లని భరించలేక హిట్లర్ డేవిడ్‌లోని వెంటాడితే 'లో' రష్యాలో తలదాచుకున్నాడు. డేవిడ్‌లో **1891**లో న్యూజిలాండ్‌లో పుట్టాడు.


## చరిత్ర




**1911**లో ఆస్ట్రేలియా వెళ్ళి అక్కడి 'సిడ్నీ బులెటిన్' పత్రికలో కార్టూన్లు గీసేవాడు. కొంతకాలం తర్వాత అక్కడి నుంచి లండన్‌లో 'స్టార్' పత్రికలో చేరాడు. ఆ తర్వాత 'ఈవినింగ్ స్టాండర్డ్'లో చేరి **23** సంవత్సరాలు పనిచేశాడు. డేవిడ్‌లోకి ఆ పత్రికలో తన కార్టూన్లను స్వేచ్ఛగా వేసుకునే అవకాశం దొరికింది. అప్పట్లో 'లో' కార్టూన్లు రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టిస్తూ వుండేవి.

డేవిడ్‌లో కార్టూన్ టెక్నిక్‌ని ప్రపంచంలో చాలామంది కార్టూనిస్టులు అనుకరిస్తున్నారు. మన దేశంలో ప్రఖ్యాత కార్టూనిస్టు ఆర్కే లక్ష్మణ్ డేవిడ్‌లో స్కూల్ నుంచే వచ్చాడు. •



* బడ్జెట్ కోసం పిడుగుపుతున్న విన్స్టన్ చర్చిల్ (ఈవినింగ్ స్టాండర్డ్‌లో 1929లో వేసిన కార్టూన్)




THE IDEAL CABINET (1928)


# జపాన్‌ని నవ్విస్తే మిలియన్ 'యన్స్' బహుమతి!

జపాన్‌లోని అత్యధిక సర్క్యులేషన్ కలిగిన పత్రిక 'యోమూరి షింబన్' 1979 నుంచి ప్రపంచ కార్టూన్ల పోటీ, ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నది.


ప్రపంచంలోని అన్ని దేశాల కార్టూనిస్టుల ప్రతిభకి 'యోమూరి షింబన్' వేదిక అయింది. ప్రతీ సంవత్సరం ప్రపంచం నలుమూలల నుంచి వెరైటీ సబ్జెక్టుల మీద డిఫరెంట్ కార్టూన్లు ఆహ్వానించి వాటి నుంచి ఎన్నిక చేసిన కార్టూన్లతో అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శనలు ఏర్పాటు చేస్తుంటారు.

ఈసారి నిర్వహించిన 17వ అంతర్జాతీయ కార్టూన్ పోటీకి జపాన్‌తోసహా 73 దేశాల నుంచి 5,028 మంది కార్టూనిస్టులు తమ కార్టూన్లు పంపారు.

జపాన్‌లోని ప్రముఖ కార్టూనిస్టు 'షోజీయమ ఫ్యూజీ'తోసహా 13 మంది ప్రముఖులు సెలక్షన్ కమిటీగా ఏర్పడి పోటీకి వచ్చిన 9,989 కార్టూన్ల నుంచి అత్యుత్తమ సెటైర్‌ను ఎన్నిక చేశారు.



Boris EHRENBURG U.S.S.R. Free-Event





・選考委員特別賞 Special Prize of Selection Committee
オマル・サンタナ・ペレス (キューバ) 自由
Omar Santana PEREZ Cuba Free


సెలక్టయిన కార్టూన్లను వివిధ దేశాల్లో జరిగే ఎగ్జిబిషన్స్‌లో ప్రదర్శిస్తారు. 'కార్టూన్ ప్రపంచం మరింత ఎదగడానికి కార్టూనిస్టుల్లో ఉత్తేజాన్ని, స్ఫూర్తిని కల్గించడానికి మేం ప్రతీ సంవత్సరం క్రమం తప్పకుండా ఈ పోటీని నిర్వహించదలిచాం. దీనివల్ల అంతర్జాతీయ స్నేహ సంబంధాలు మరింత అభివృద్ధి చెందుతాయి' అంటున్నారు 'యెమూరి షింబన్' పత్రిక మేనేజింగ్ ఎడిటర్ యోషినోరి హోరికావా.

ఎప్పుడూ ఆకలీ, అప్పులూ, అణ్వస్త్రాలతో అల్లాడిపోతున్న ప్రపంచాన్ని నవ్వించే ప్రయత్నం చేస్తున్న కార్టూన్‌ల కోసం విశేష కృషి చేస్తున్న 'యెూమూరి షింబన్'ని ప్రపంచ పాఠకులంతా అభినందిస్తున్నారు.

*17* ఏళ్లుగా నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ కార్టూన్ పోటీలో ఇంతవరకూ ఇండియా నుంచి ఒక్క కార్టూన్ కూడా (బహుమతికి) సెలక్టు కాకపోవడం గొప్ప కామెడీ!




Nikolai KRUTIKOV U.S.S.R. Theme-Event




李 肖 飔 (中国) 自由
LI Xiaoyang China Free


Ken E. C. LOU Singapore Free-Event








LIU Qizhi China




BARA Belgium Theme-Event



・選考委員特別賞 Special Prize of Selection Committee

水野 はるみ (日本 神奈川) 自由 「ドサクサ」
Harumi MIZUNO Japan Free

# గీత - రాత



"

కళ సృజనాత్మకమైనది. కార్టూన్‌కూడా ఒక కళే. కాబట్టి సృజనాత్మకతకు నిశిత పరిశీలన, నిత్యశోధన, సమస్యలపై స్పందన, సామాజిక అవగాహన తోడైతే కార్టూన్ రెక్కలు విచ్చుకుంటుంది.

"

■ ఐ. వెంకట్రావు

దినపత్రిక కాని, వారపత్రిక కాని– కార్టూన్‌ది ఒక ప్రత్యేక స్థానం. ఒక ప్రముఖ స్థానం. కష్టపడి రెండు కాలాలు సంపాదకీయం వ్రాసి తేలేని గుర్తింపు ఒక్క, చిన్న వ్యంగ్య చిత్రంతో కార్టూనిస్టులు తేగలరు.

జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు, గౌరవం పొందిన కార్టూనిస్టులు మనకు చాలామందే వున్నారు కాని– వారంతా ఎక్కువ భాగం జాతీయ ఆంగ్ల దినపత్రికలకు, వారపత్రికలకు పనిచేసేవారే! భాషాపత్రికలు కూడా ఉత్తమస్థాయి కార్టూన్‌లను ప్రచురిస్తాయి కాని వాటికి గుర్తింపు, గౌరవం చాలా ఆలస్యంగా లభిస్తాయి. ఆవిధంగా అంతర్జాతీయ పరిగణన పొందిన కార్టూనిస్టులు మన తెలుగులో ప్రస్తుతం ఇద్దరు, ముగ్గురు వున్నారు.

వెండి పళ్ళానికయినా గోడచేర్పు కావాలంటారు. అలాగే ఎంతటి గొప్ప కార్టూనిస్టుకయినా ఏదో ఒక పత్రిక ఆలంబనం కావాలి! అలా పత్రికల ప్రాపకం లేక, పట్టంలో ఇమడలేక అడవికాచిన వెన్నెలలా మిగిలిపోతున్న కార్టూనిస్టు మిత్రులు కొందరు లేకపోలేదు. కార్టూన్ రాణించాలంటే సమకాలీన సమస్యలు, వాటిపై ప్రజాస్పందన, పత్రిక విధానం, చిత్రకారుడి హాస్యప్రియత్వం, అవగాహన, పరిశీలన, నేర్పు– ఇలా ఎన్నో కలిసిరావాలి. సమయం సందర్భం కుదిరితే– వంకర టింకర గీతలు సయితం కార్టూన్‌గా ప్రాణం పోసుకుని పాశుపతాస్త్రాలుగా మారుతాయి.

1970 ప్రాంతంలో కాబోలు– ఆంధ్రజ్యోతిలో పుంఖానుపుంఖంగా వెలువడిన కార్టూన్‌లు ఆంధ్ర దేశాన్ని ఒక ఊపు ఊపాయి– అప్పటి రాష్ట్ర రాజకీయాన్ని వెక్కిరిస్తూ వేసిన ఆ వ్యంగ్య చిత్రాలు పాఠకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి. ఆయనకు, రాష్ట్ర కాంగ్రెసులోని అసమ్మతి వర్గానికి పోరు హోరాహోరీగా సాగేది. అయోధ్య వర్గం, నయోధ్య వర్గంగా పేరుపొందిన ఆనాటి కాంగ్రెసు రాజకీయంపై కాసు బ్రహ్మానందరెడ్డికి వ్యతిరేకంగా రమణ వేసిన కార్టూన్‌లు బహుళ ప్రజాదరణ పొందాయి.

కార్టూన్ 'పేలాలంటే' బొమ్మ అయినా బాగుండాలి. చమత్కారమయినా మరుక్కుమనాలి. ఈ రెండూ సమపాళ్ళలో కలిసి సరైన పాకం కుదిరితే అది ఇక సూపర్‌హిట్!

అలా సూపర్‌హిట్ అయిన ఒక కార్టూన్ పరంపర 1980 ప్రాంతంలో ఈనాడు దినపత్రికలో పాప వేసినవి.

ఆనాటి రాష్ట్ర ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్యగారు ఆ కార్టూన్‌లకు ప్రధాన వస్తువు. అంజయ్య అధికారంలో వున్న ఆ 18 నెలలూ కార్టూనిస్టులకు పండగే! ముఖ్యంగా పాప కార్టూన్‌లు అంజయ్యగారి వామన రూపాన్ని వ్యంగ్యీకరించిన తీరు, యాదగిరి హెలికాప్టర్‌ను ఆటబొమ్మగా ఆయనకు జోడించిన పద్ధతి– తెలుగునాట నవ్వుల పువ్వులు పండించాయి.

మరో విశేషం ఏమంటే, అంజయ్యగారు స్వయంగా ఈ కార్టూన్‌లను చూసి కడుపుబ్బ నవ్వి ఆనందించడం! ఆయనది ఆ విషయంలో క్రీడాస్ఫూర్తి! ఒక్కోసారి ఆయనే చమత్కారంగా కొన్ని కార్టూన్ ఐడియాలు కూడా ఇస్తుండేవారు.

అంజయ్యగారు ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోయిన రోజున– పత్రికా విలేకరుల కంటె కార్టూనిస్టులే ఎక్కువగా బాధపడ్డారు.


ఎన్.టి. రామారావు రాజకీయాలలోకి రావడంతో కార్టూనిస్టులకు మళ్ళీ పంట పండింది కాని అంజయ్యగారి వలె ఆయనపై చెప్పుకోదగిన కార్టూన్ సిరీస్ లేవు. కొంతమంది కార్టూనిస్ట్‌లు కొన్నిసార్లు

పేలవమైన కార్టూన్‌లతో పాఠకులను ఏడిపిస్తే, కొంతమంది నాయకులు క్యారికేచర్‌కి అందకుండా కార్టూనిస్ట్‌లను ఏడిపిస్తారు. కార్టూనిస్ట్‌ది నిత్యం కత్తిమీద సామే! మెరుపులా మంచి ఐడియా మెరిస్తే ఆ రోజు పండగ! అది సూపర్‌హిట్ అయితే మరీ వేడుక. కాని ఒక్కోసారి ఎంత తన్నుకున్నా మంచి ఐడియా తట్టిచావదు. ఆ రోజు ఎక్కడలేని దిగులు!


కళ సృజనాత్మకమైనది. కార్టూన్ కూడా ఒక కళే. కాబట్టి సృజనాత్మకతకు నిశిత పరిశీలన, నిత్య శోధన, సమస్యలపై స్పందన, సామాజిక అవగాహన తోడయితే కార్టూన్ రెక్కలు విప్పుకుంటుంది. మంచి 'గీత'కారుడు (కార్టూనిస్టు) ఉద్భవిస్తాడు.

చేయి తిరిగిన చిత్రకారుడి
ఒక్క గీత ముందు– ఎన్ని పేజీల
రాతలయినా దిగదుడుపే!

ఈనాడు




ఆంధ్రజ్యోతి





డక్కన్ క్రానికల్





With
Best Compliments
from :

**ANDHRA PRADESH PRESS ACADEMY**
***HYDERABAD***

# కాలుష్యంపై కార్టూన్ యుద్ధం






పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వాలు ఎంతవరకూ కృషి చేస్తున్నాయో గానీ, ప్రపంచ కార్టూనిస్టులు మాత్రం ఈ భూమిని కాలుష్యం నుంచి కాపాడుకోవడం కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు.


అణ్వాస్త్ర కాలుష్యం, నీటి కాలుష్యం, చెట్లు నరకడం, వాతావరణ కాలుష్యం... ఇలా సమస్త కాలుష్యం నుంచి రేపటి మానవుడిని కాపాడటానికి కార్టూనిస్టులంతా ఇప్పటి నుంచే ప్రపంచవ్యాప్తంగా కృషి చేస్తున్నారు.

అంతర్జాతీయ స్థాయిలో అనేక దేశాలలో జరిగిన కార్టూన్ ఫెస్టివల్స్‌లో పర్యావరణం మీద గీసిన ప్రత్యేక కార్టూన్లు ఇవి.




ЯНКОВСКА
Полша




Ruwan Tharaswin (Sri Lanka)



# పరిశుభ్రమైన పర్యావరణం

# ఓ వైవిధ్యమైన ప్రపంచానికి నాంది


**పరిశుభ్రమైన పర్యావరణం**
**వ్యాపార సరళికి రెండింతలు శోభాయమానం...**

ఒకటి పరిశుభ్రమైన పర్యావరణం మరియు సాధ్యమైనంత వరకూ దాని పరిరక్షణ. అభివృద్ధిచెందిన మరియు వృద్ధిచెందుతున్న, అభివృద్ధి చెందుతున్న ప్రపంచం యొక్క పలు పెట్టుబడి నిర్ణయాలలో అవసరంగా పరిగణించబడేది ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్. ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రెయినింగ్ అండ్ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్ (EPTRI) హైదరాబాద్, తమ టెక్నికల్ ట్రెయినింగ్, కన్సల్టింగ్ మరియు అప్లయిడ్ రిసర్చ్ సర్వీసెస్ ద్వారా ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్‌ను ప్రణాళికల రూపకల్పన నుండి ప్రొడక్షన్ ఫ్లోర్ వరకూ ఆచరణలోనికి తెస్తుంది. EPTRI మా ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్స్, సైంటిస్టులు మరియు ప్లానర్స్‌లోని అపారమైన విజ్ఞాననిధి ఆధారంగా నిర్మితమవుతున్నది. దీనితో పాటే స్వీడిష్ మరియు నార్డిక్ ఎన్విరాన్‌మెంటల్ టెక్నాలజీని విజయదాయకమైన పెట్టుబడిదారుల దీర్ఘకాల ప్రణాళికలను వాస్తవంగా మలచేందుకు స్వీడిష్ మరియు నార్డిక్ ఎన్విరాన్‌మెంటల్ టెక్నాలజీని అందిస్తున్నది. అయిదువందలకు పైగా పరిశ్రమలు మరియు రెగ్యులేటరీ ఆర్గనైజేషన్స్‌తో ఇంటా బయటా కూడా కృషి చేస్తూ EPTRI భవిష్యత్తుకు సంబంధించి ముందు ముందు ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్‌కు పునరంకితమవుతున్నది.

**EPTRI**
ENVIRONMENT PROTECTION TRAINING & RESEARCH INSTITUTE

సిటీ ఆఫీసు:
ఫోన్: 290399
ఫ్యాక్స్: +91 - 40 - 291366
E-మెయిల్: chat @ eptri.ernet.in

***New Address:*** **Survey No. 91/4, Adjacent to JNIDBI, Old Mumbai Highway, Gachibowli Village, Serilingampally Mandal, R.R. District.**




Neltair Abreu (Brasilien)


## హాహాకూలు



వర్షం కురుస్తోంది
ఆకాశం ఒలికేసిన
సేమ్యాలు



కడుపునిండా ఆకలి
జేబునిండా గాలి
హోటల్లో దూరాను
పప్పు రుబ్బుతూనేను. . .



వస్తోంది
సయమయానికే రైలు
బ్రేకులు లేవేమో




జర్కిన్ తెచ్చాను
ఆఫీసుకు
వర్షమేదీ



ఫస్టుకే వచ్చింది
జీతం
సెకండ్‌కి
కనపడదేం

-లేపాక్షి




సౌరశక్తితో ఘన గ్రామాలలో సర్వతోముఖ అభ్యుదయం

# సోలార్ కుక్కర్





ఇంధనం లేకుండా వంటకు సౌరశక్తి చక్కని సాధనం

**సౌరశక్తిమార్గం సుఖజీవన మూలం**

సోలారు కుక్కర్లు అన్ని జిల్లా కార్యాలయములలో లభించును

***రిజిస్టర్డ్ ఆఫీసు :***

**ఆంధ్రప్రదేశ్ సంప్రదాయేతర ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ**

(రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

5-8-2072, పిసా కాంప్లెక్స్, నాంపల్లి, హైదరాబాద్ - 500 001

ఫోన్లు: 202391, 203692, 203836.

ఫ్యాక్స్: 040 - 201666; గ్రామ్స్: నెడ్‌క్యాప్


ఇతర వివరాలకు : జిల్లా కేంద్రములలో వున్న


**మా జిల్లా కార్యాలయము**

జిల్లా మేనేజర్

నెడ్‌క్యాప్‌ను సంప్రదించగలరు.

# అజిత్ నైనన్
# సైలెంట్ సెటైర్




























# THE PRUDENTIAL CO-OPERATIVE BANK LTD.

*Admn. Office : R.P. Road, Secunderabad - 500 003. Ph. : 7702314*

| DEPOSIT TODAY ... | ... AND TAKE HOME AFTER 20 YEARS |
| --- | --- |
| Rs. 6,700/- | Rs. 1,27,386/- |
| Rs. 13,500/- | Rs. 2,56,674/- |
| Rs. 33,400/- | Rs. 6,35,031/- |
| Rs. 66,700/- | Rs.12,68,160/- |
| Rs. 1,35,500/- | Rs.25,38,222/- |

**Double your money in 57 months**
**Triple your money in 90 months**

Yes! At Prudential Bank, you always stand to gain. For all deposits above 1 year, **we have not reduced the interest rates**

★ **For shareholders of the Bank, TDS will not be deducted on interest paid on deposits**
★ All Deposits are insured with Deposit Insurance & Credit Guarantee Corp. (Central Govt. Undertaking)

***Contact our Nearest Branch :*** ● R.P. Road Ph. : 7702275 ● Chikkadpally Ph.:7664200 ● Sitafalmandi Ph. 7615969 ● Chandulal Bela Ph. : 525229 ● Ameerpet Ph. : 292917 ● Punjagutta Ph. 3312695 ● Bahadurpura Ph.: 4563918 ● Mehdipatnam Ph. : 3531283 ● Kushaiguda Ph.: 7126179 ● Kukatpally Ph.: 3063833 ● Malkajgiri Ph. : 7055654 ● Vasavi Nagar Ph.: 7747635 ● Nacharam Ph.: 7172265 ● Jeedimetla Ph.: 3097013 ● 7 Roads, Cuddapah Ph.: 23130

PRUDENTIAL BANK OFFERS YOU MORE-COME TO PRUDENTIAL BANK, WHERE YOUR FUTURE PROSPERITY IS OUR CONCERN

అట్టవెనుక
**అధివాస్తవికచిత్రం**


# ఈ శతాబ్దం మీద చెరగని 'చిత్రం' డాలీ!



**గో**డల మీద జారుతున్న నీడలలో బీభత్సాన్ని, గొంతుకల్లో కొట్టుమిట్టాడుతున్న సందిగ్ధ శైథిల్యాన్ని కాన్వాసుపై ఒలికించిన మహా చిత్రకారుడు సాల్వడార్ డాలీ!
మొదటి నుంచి చివరివరకు ప్రపంచంతో నిరంతరం ఘర్షణ పడిన డాలీ తన వృద్ధాప్య దశలో ఒంటరిగా కాలం వెళ్ళబుచ్చారు. ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడేవారు కాదు. శూన్యంలో అద్దాలు వెతుక్కునేవారు. ఆయన రూపం కూడా అందుకు తగ్గట్టుగానే వింతగా వుండేది. డాలీ మీసాలు బాగా మెలితిరిగి ఎప్పుడూ ఆకాశంవైపు చూస్తూ వుండేవి. జుట్టు పొడుగ్గా పెరిగి భుజాల మీద పడుతూ చూపరులకు చిరాకు తెప్పించేది. జీవితంలోనే కాక కళారంగంలో కూడా ఆయన విపరీతంగా ప్రవర్తించేవారు.
సంప్రదాయం అంటే అసహ్యం.
ఆయన చేతిలో ప్రాణం పోసుకున్న ప్రతి పెయింటింగ్ ఒక 'చురకత్తి' లా సంప్రదాయవాదులను భయపెట్టింది.
'సర్రియలిస్టు' కళాధోరణికి సాల్వడార్ డాలీ పెట్టింది పేరు.
కరుగుతున్న గడియారాలలో గడుస్తున్న కాలాన్ని సూచిస్తూ ఆయన వేసిన పెర్సిస్టెన్స్ ఆఫ్ మెమొరీ (Persistence of Memory) పెయింటింగ్ ఈ శతాబ్దం మీద వేలాడుతోంది.
ఫ్రాయిడ్ స్వప్న విశ్లేషణలోని ఒక ముఖ్యమైన అంశం ప్రాతిపదికగా ఆయన గీసిన 'ది మాస్టర్బేటర్' కళాభిమానుల కలల్లో ఇప్పటికీ సజీవంగా తారట్లాడుతోంది.
సంప్రదాయ బద్ధుడైన సుప్రసిద్ధ చిత్రకారుడు పికాసోను గేలిచేస్తూ కూడా డాలీ ఒక పెయింటింగ్ చిత్రించారు.
బాహ్య సౌందర్యాన్ని మాత్రమే ఆస్వాదించే కళావిమర్శకుల కన్నుల్లో 'ఇసుక తుఫాన్లు' రేపి అంతరంగ బీభత్స సౌందర్యాన్ని సునిశితంగా ఆవిష్కరించిన ఘనత డాలీది. మిగిలిన వారు కాన్వాసు నుంచి బహిష్కరించిన గీతలతో డాలీ కళాఖండాలు సృష్టించేవారు. మనసు మారుమూల రహస్యంగా సంచరించే భావాందోళన డాలీ కనపడగానే ప్రాణం పోసుకుని ముందుకొచ్చి నిలబడేది. అతడి గీత వేరు, రంగువేరు, అతడి ప్రపంచం వేరు! మామూలు కంటికి కనిపించే ప్రపంచం కింద దాక్కున్న నిజమైన ప్రపంచం అతడి కళావస్తువు.
డాలీ దగ్గర దాపరికాలు పని చేయవు. పట్టుపరదాలు, ప్రాత: కాలం మంచు వెనుక కదలాడే బొమ్మలు అతడి కుంచెను వెతుక్కుంటూ వచ్చేవి.
ఈ భూమ్మీద నిజంగా నిజమైన నిజాలన్నింటినీ కలబోస్తే . డాలీ రూపం సాక్షాత్కరిస్తుంది.
అదొక అద్భుతమైన పెయింటింగ్‌లా ఆకాశం మీద శతాబ్దాల తరబడి వేలాడుతూ వుంటుంది.

– త్రిపురనేని శ్రీనివాస్

బుధవారం, జనవరి 25, 1989








# పిల్లులొస్తున్నాయ్... పారిపోండి!!



అమెరికాలో పిల్లుల్ని ద్వేషిస్తూ '101 uses for a Dead Cat' అనే పుస్తకం వచ్చింది. ఆ పుస్తకానికి వ్యతిరేకంగా పిల్లుల్ని ప్రేమించే 'ఫిలిప్ లీప్' అనే అమెరికన్ కార్టూనిస్టు 'Cats Revenge' అనే కార్టూన్ బుక్ పబ్లిష్ చేశాడు. మనుషుల మృతదేహాలని నూటొక్క రకాలుగా పిల్లులు ఎలా ఉపయోగించుకోవచ్చో ఫన్నీగా తన కార్టూన్స్‌లో చూపించాడు. పిల్లులకి కోపం వస్తే ఇలాగే పగతీర్చుకుంటాయని ఈ కార్టూనిస్టు మనలను జడిపిస్తున్నాడు. జాగ్రత్త!












# CAT'S REVENGE










# సీరియస్‌గా నవ్వండి!

కడుపుబ్బ నవ్వించేదే కార్టూన్ అనే మూఢనమ్మకాన్ని బద్ధలు చేస్తాయి ఈ రష్యన్ కార్టూన్లు. 'హాస్యాన్ని పక్కన పెట్టి... సీరియస్‌గా నవ్వండి' అంటూ రష్యన్ కార్టూనిస్టులు JOKING ASIDE! పేరుతో ఓ కార్టూన్ బుక్‌ని లోకం మీదకి వదిలారు.

గొప్ప పుస్తకాలు చరిత్రాత్మక పరిణామాలకు అద్దం పడతాయి. అలాగే ఈ కార్టూన్లు కూడా రష్యాలోని 'పెరిస్ట్రోయికా', 'గ్లాస్‌నోస్త్' సంస్కరణల పరిణామాలను వ్యంగ్యంగా చిత్రిస్తాయి...

ఈ కార్టూన్లు చూసి మనం పగలబడి నవ్వలేం... కానీ పెయింటింగ్‌లోని మొనా లిసాలా దొంగ నవ్వులు నవ్వుతాం. మన నవ్వులు చూస్తే మొనాలిసాని గీసిన లియోనార్డో డావెన్సీ కూడా సిగ్గుపడాల్సిందే!



A. OREKHOV






M. ZLATKOVSKY





G. BASYROV

# రష్యన్ కార్టూన్లు









G. BASYROV




## HUDA offers a life time opportunity to own residential plots, houses;

### Shops & Plots for Public amenities

A city with 400 years of its legacy was given a blueprint for future development through a Master Plan drawn by HUDA. The plan visualises the development of Hyderabad and its suburbs for the next 20 years. All developmental activities have been brought under the ambit of this Master Plan. In order to give a thrust to the planned development, HUDA itself has developed a number of residential and commercial complexes with all infrastructure facilities like road, water supply, drainage, street lighting etc.

HUDA offers residential plots, built-up shops and public amenities, plots for schools, colleges and hospitals in its various complexes.

- For Residential plots at HUDA heights, HUDA Enclave, HUDA Tecno Enclave, Madapur and Nalagandla.

*Please Contact :*

The Manager (Commercial) or Estate Officer

**HYDERABAD URBAN DEVELOPMENT AUTHORITY**

1-8-323, Paigah Palace, Police Lines,

Secunderabad - 500 003. Phones: 840125, 6 & 7

huda

*Mega City Project for a better Hyderabad*
























YOU DRIVE THAT WAY... TURN LEFT AT THE CORNER AND FOLLOW THAT TILL YOU HIT THE FIRST TRAFFIC LIGHT !!

# మారియో కార్టూన్స్








# బాపుతో ఒక రోజు





బాపుగారి బొమ్మలు ఎన్నో చూశాను.
కార్టూన్లు మరీ మరీ చూశాను.
సినిమాలు చూసినవే మళ్ళీ చూశాను.
ఇవన్నీ చూశాక బాపుగారిని చూడాలనిపించి ఒకరోజు మద్రాసు మెయిల్ ఎక్కా...
గ్రీన్‌వేస్ రోడ్‌లో ఎడ్రస్ వెతుక్కుంటూ చివరికి బాపుగారిని కలిశా.....
పుస్తకాలు, వీడియో క్యాసెట్స్‌తో నిండిపోయిన గదిలో ఓ మూల నేలమీద కూర్చుని బొమ్మలు గీసుకుంటున్నారు బాపు.
''ఆంధ్రజ్యోతిలో కార్టూన్లు వేసేది నేనే!'' అంటూ బడాయిగా పరిచయం చేసుకున్నాను.
అయివుండచ్చు. అన్నట్టు నవ్వారు బాపుగారు.
''ఇప్పటి వరకూ మీరెన్ని బొమ్మలు గీసారు?'' అంటూ ఇంటర్వ్యూ ప్రారంభించా...
బాపుగారు మొహమాటపడుతూ నవ్వారు.
''మీ సినిమాలు అంటే పడిచస్తాను. మీ కార్టూన్లు అంటే మరీ ఇష్టం'' అన్నాను.
బాపుగారు సిగ్గుపడిపోయారు.
''గాలిబ్ గీతాలకి మీరు క్రోక్విల్‌తో గీసిన బొమ్మలు గొప్పగా వున్నాయి...'' అని మెచ్చుకున్నాను.
ఏదోలెండి అప్పుడలా గీసాను అన్నట్టుగా నవ్వారు.
''మీ అభిమాన కార్టూనిస్ట్ ఎవరు?'' అని అడిగా.
నువ్వు మాత్రం కాదన్నట్టు చూశారు బాపుగారు.
''పోనీ మీ అభిమాన డైరెక్టర్ ఎవరు?'' అని అడిగా...
ఆయన తన పక్కనే వున్న పైపు తీసుకొని అంటించుకున్నారు.



''కళకి సామాజిక ప్రయోజనం వుండాలంటారా?'' అంటూ సీరియస్‌గా అడిగా.
ఏమో వుండాలేమో అన్నట్టు చూశారు.
''కార్టూన్లు సమాజాన్ని మారుస్తాయా?'' మళ్లీ సీరియస్‌గా అడిగా.

'స్మైల్' కోసం బాపుగారు ప్రత్యేకంగా ముఖచిత్రం వేసి పంపుతూ దాని ఇన్స్పిరేషన్ గురించి ఇచ్చిన వివరణ

కాలుస్తున్న పైపు పక్కన స్టాండ్‌లో పెట్టి పెన్సిల్ తీసుకొని బొమ్మ గీసుకోసాగారు...
''కార్టూనిస్ట్ అవ్వాలనుకునే వారికి మీరేదైనా మహత్తర సలహా గానీ, సందేశంగానీ ఇవ్వండి?'' అని అడిగా...
బాపు తలపైకెత్తి చిన్నగా నవ్వి మళ్లీ బొమ్మ వేసుకోసాగారు...

( ఇది 'తుంటర్వ్యూ' మాత్రం కాదని మనవి. చాన్నాళ్ళ క్రితం బాపుగారిని కలిసినప్పటి జ్ఞాపకాలు!) ★

# జపాన్‌లో

## శ్రీధర్

జపాన్ కార్టూనిస్ట్స్ అసోసియేషన్ సహకారంతో 'జపాన్ ఫౌండేషన్ ఫోరం' వారు **1995**లో జపాన్‌లో Asian Cartoon Exhibit.on ఏర్పాటు చేశారు. ఇండియాతో సహా మొత్తం పదకొండు దేశాల కార్టూనిస్టులు ఈ కార్టూన్ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్నారు. ఇండియా నుంచి మన తెలుగు కార్టూనిస్టు శ్రీధర్ ( ఈనాడు) కార్టూన్లు ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు.

ఈ సందర్భంగా జపాన్ ఫౌండేషన్ వారు ఆహ్వానించగా శ్రీధర్ జపాన్ వెళ్లివచ్చారు.

'ఆసియా మహిళలు' అనే సబ్జెక్టు మీద అంతర్జాతీయ స్థాయిలో జపాన్‌లో జరిగిన ఈ కార్టూన్ ఎగ్జిబిషన్‌కి స్త్రీల సమస్యలపై శ్రీధర్ వేసిన వ్యంగ్యాస్త్రాలివి!!





1 − 8 胎児の時から闘に備える女児—— 〔社会に深く根を張っている女性蔑視思想〕
Fight from the womb

తనను తాను రక్షించుకుంటున్న గర్భస్థ ఆడశిశువు




男性社会
It's a man's world

ఆగండి... ఆగండి... మీరు పెళ్లికూతురిని మర్చిపోయారు.




1－4　ダウリー（持参金）の脅威――〔ダウリーはカーストや宗教に関係なく社会全体の問題〕
Dowry menace





1－2　女性は万能
There is nothing a woman can't do

మద్య నిషేధ ఉద్యమం జరిగినప్పటి నుంచి
మహిళలు కన్పిస్తే చాలు.. అంతే!




1－10　改革運動
Women agitate successfully


ఎవరు బలహీనులు





1－7　どっちが弱いの？
Who's the weaker sex ?




1－6　働く女性の共通の悩み
Problems of a typical working woman




1－9　田舎の女性の日常生活
Village woman's daily life






# నవ్వులాటలు!

ఆటలో అరటి పండుల్లా అప్పుడప్పుడూ ఆటల మీద కూడా కార్టూన్లు వేస్తూ వుంటాం.


ఒలింపిక్స్ లాంటి అంతర్జాతీయ ఆటల పోటీలు జరిగినపుడు ప్రపంచ మంతటా కార్టూనిస్టులు ఎలర్ట్ అవుతారు.


అదిగో అలా ఎలర్ట్ అయి ఆటగాళ్ళతో కార్టూనిస్టులు ఫుట్‌బాల్, వీలైతే కబడ్డీ ఆడుకుంటూ వుంటారు. ఇలా...







1
2
3
atanu



FINISH





## అధిక బరువా ?

అయితే మీరు **గుండెపోటును** ఆహ్వానిస్తున్నట్లే!




మీరుండవలసిన దానికంటే 15% నుంచి 25% శాతం
బరువు ఎక్కువ ఉన్న పక్షంలో గుండెపోటుకు గురయ్యే అవకాశాలు 130% శాతం
పెరుగుతాయని న్యూయార్క్ హార్ట్ అసోసియేషన్ పరిశోధనలో తేలింది.
బరువు తగ్గించుకోవడం ఆరోగ్యకరమైన జీవితానికి పునాది.
మీ అధిక బరువుపై పోరాటానికి ఆరంభం ఇక్కడే !

WE HAVE NO BRANCHES

## OVER WEIGHT

**LEAVES YOU HUFFING & PUFFING**



**Medical Warning: Overweight is hazardous to your health**

*Even if you are slightly overweight, climbing stairs leaves you breathless. And, with your overweight, you stand the risk of diabetes, high blood-pressure, joint pains and, even, heart attack. Get rid of excess weight and regain healthy life. Your fight against overweight begins here...*

CLINIC 2000


3314032
3325974

**SUNDAY ALSO :** ***9am - 1 pm***

**I- MEDICAL CENTRE FOR OVERWEIGHT**

***Ist Floor, 'Amrutha Mall,' Somajiguda Cross Roads, Hyd-16***

# కార్పొరేట్ కార్టూనిస్ట్




Management cartoonist Priya Raj

ఒక సంవత్సరం క్రితం వరకు ఇండియాలో మేనేజ్‌మెంట్, కార్పొరేట్ ప్రపంచం మీద కార్టూన్లు గీసే కార్టూనిస్టులేడు.

విదేశీ కార్టూనిస్టు స్కాట్ అడమ్స్ గీసే మేనేజ్‌మెంట్ కార్టూన్‌స్ట్రిప్స్ మాత్రమే మన బిజినెస్ పేజీల్లో కన్పించేవి.

ఈ స్కాట్ ఆడమ్స్ మేనేజ్‌మెంట్ కార్టూన్ల ఇన్స్‌పిరేషన్‌తో మన భారతీయ కార్టూనిస్టు ప్రియరాజ్ సంవత్సరం నుంచి 'ది పయనీర్' డైలీలో 'అండర్ ది పిరమిడ్' శీర్షికన మేనేజ్‌మెంట్ కార్టూన్లు గీస్తున్నాడు.

బిజినెస్ ఇండియా, ఎకనమిక్ టైమ్స్ సరిత, ప్రోబ్ ఇండియా లాంటి పత్రికల్లో కూడా ప్రియరాజ్ కార్టూన్లు గీస్తున్నారు.

ఇండియా నుంచి ఇంటర్‌నెట్‌లో కూడా తొలిసారిగా ప్రియరాజ్ కార్టూన్లు వస్తున్నాయి.

ఇంటర్‌నెట్ సౌకర్యం వున్నవారు ప్రియరాజ్ కార్టూన్లు చూడాలనుకుంటే hppt:/WWW. india world. Co. in అనే కోడ్ కొట్టండి.




ఏంటి, జాబితాలో వున్న కంపెనీలన్నీ కొన్నావా...? అవి మా ఆవిడ షాపింగ్ కోసం రాసిన లిస్టయ్యా!




కాలేజీ రోజుల్లో గ్రౌండ్‌లో బాల్‌ని పాస్ చేసినట్టుగానే-బరువు బాధ్యతలు అన్నీ 'పాస్' చేస్తూ నెట్టుకొస్తున్నా..




ఇదండీ మనం కలలు గన్న బడ్జెట్ ఇందులోని అంకెలన్నీ రాత్రి నా కలలోకి వచ్చాయి.




క్రితం వారం మీరు వాప్పై వేసిన జోక్‌ల తాలూకు బిల్లు.

# పొలిటీషియన్‌కి ఎక్కువ
# కార్టూనిస్టుకి తక్కువ



శివసేన నేత భాలథాకరే రాజకీయాల్లోకి రాకముందు బుద్ధిగా కార్టూన్లు గీసుకునేవాడు.

**1942-1985** మధ్యకాలంలో ఆనాటి రాజకీయాలపై ముఖ్యంగా ఇందిరాగాంధీ మీద చాలా తీవ్రమైన వ్యంగ్యంతో ఎన్నో కార్టూన్లు వేశాడు. బ్రష్‌తో చాలా షార్ప్‌గా సన్నని గీతలతో కార్టూన్లు వేస్తాడు. ఈయన స్టయిల్ ఆర్.కె. లక్ష్మణ్‌స్టయిల్‌కి కాస్త దగ్గరగా వుంటుంది. ఇదేమాట థాకరేతో అంటే... ''ఆర్కే లక్ష్మణ్ లైన్ అతని సొంతమేమీ కాదు. 'డేవిడ్‌లో' నుంచి కొట్టేశాడు'' అని వాదిస్తాడు.


ఏదేమైనా థాకరేలో వున్న పొగరు, అహంకారం, సూటిదనం అతని కారర్టూన్లలో కూడా కనిపిస్తాయి. కావాలంటే చూసుకోండి!!






సంజయ్‌గాంధీ బలవంతపు

కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు



ముంబాయి సంక్షోభిత జనజీవితం

బంగ్గాదేశ్ యుద్ధ సమయంలో




ఈ చక్రాల బండిలోనే ఎప్పుడూ తిరిగావంటే శాశ్వతంగా నడవ లేకుండా పోతావు...





నేనేం చేయాలి నాయనా! నేను లేవలేని స్థితిలో వున్నాను.




శంకర్– 'శంకర్స్ వీక్లీ'




అజిత్ నైనన్




అబూ అబ్రహాం




# 50 ఏళ్ళ కార్టూన్

## 1947...

ఆనాటి రాజకీయాలపై ఎడాపెడా కార్టూన్లు గీస్తూ అల్లకల్లోలం చేస్తున్న కార్టూనిస్టు శంకర్‌ను ఒక సారి నెహ్రూగారు పిలిపించుకున్నారు.

'శంకర్! అందరిమీదా కార్టూన్లు వేస్తున్నావు. బాగానేవుంది. మరి నన్నెందుకు మినహాయించావ్. నామీదకూడా కార్టూన్లు వేయి. నీ ఇష్టం వచ్చినట్టు గీయి... మా ముఖాల మీద ముసుగును మీరు తరచూ తొలగిస్తూ వుండాలి'' అంటూ ప్రోత్సహించారు.

## 1997....


నేడు పీవి, లాలూ ప్రసాద్ యాదవ్, జయలలిత ఎవరైనా సరే, కార్టూనిస్టులతో అలా అనగలరా?

నెహ్రూకున్న సెన్సాఫ్ హ్యూమర్ నేటి నాయకుల్లో ఎవరి కుంది? మనకి స్వాతంత్ర్యం వచ్చిన 50 ఏళ్ళలో పేదరికం పెరిగింది గానీ కార్టూన్లకు మాత్రం పేదరికం లేదు. ఈ యాభై ఏళ్ళలో జరిగిన రాజకీయ సంఘటనలన్నింటినీ కార్టూనిస్టులు రికార్డు చేశారు. ఎమర్జెన్సీలాంటి సమయంలో కూడా కార్టూనిస్టులు కుంచెలు దించకుండా పనిచేశారు. కార్టూనిస్టుల సంఖ్యకూడా పెరిగింది. ఇందిరాగాంధీ, రాజీవ్, ఎన్టీఆర్, పీవీ, కేసరి, లాలూ లాంటి కేరక్టర్‌లు నిజంగా ఇండియన్ కార్టూనిస్టులకు గొప్ప వరం! ఇలాంటి నాయకులు, పార్టీలు, స్కాంలు లేకపోతే మన కార్టూన్‌కళ ఎప్పుడో అంతరించి పోయేదేమో!


ఈ యాభై ఏళ్ళలో కార్టూన్ కళని కాపాడుతూ కార్టూనిస్టులకు ఫుడ్‌పెడ్తున్న మనగ్రేట్ పొలిటీషియన్స్‌కి థాంక్స్ చెబుతూ, 1947నుంచి ఇప్పటివరకూ వచ్చిన కార్టూన్లలో కొన్ని బెస్ట్ సెలక్షన్స్ ఇవి

స్మయిల్ అండ్ థింక్ ప్లీజ్!


భట్– 'ది ఫ్రీప్రెస్ జర్నల్'





సుధీర్ తైలాంగ్





ఆర్.కె. లక్ష్మణ్





సుధీర్ ధర్




మారియో మిరండ





సలాం



# మోహన్ యానిమేషన్


మొట్టమొదటిసారిగా తెలుగులో 1990లో యానిమేషన్ ఎక్స్ పరిమెంట్ చేశారు కార్టూనిస్ట్ మోహన్! ఆ తర్వాత ఈ కార్టూన్ ఫిలింకళ మీద ఎంతో కృషిచేసి ఇప్పుడు పూర్తిస్థాయి కార్టూన్ ఫిలింస్ తీసే ప్రయత్నంలో వున్నారు. ఇప్పటివరకూ టీవీ ఛానల్స్ వారికి కొన్ని యానిమేషన్స్ చేశారు. త్వరలో హైదరాబాద్‌లో భారీస్థాయిలో యానిమేషన్ స్టూడియో ప్రారంభించబోతున్నారు. మోహన్ యానిమేషన్‌లోని కొన్ని ఫిలిం ముక్కలు ఇవి.

















యానిమేషన్



# మీట్ మిస్టర్ ఐ.ఎ.ఎస్. కార్టూనిస్టు

"ఫ్రీడం ఎట్ మిడ్‌నైట్' రచయితలైన లారీ కాలిన్స్ డామినిక్ లేపియర్‌లతో కలిసి మౌంట్‌బాటెన్ వ్యక్తిగత పత్రాలను ఎడిటింగ్ చేసే గొప్ప అవకాశం పొందిన ఏకైక రచయిత బి. పి. ఆచార్య.

కేవలం రచయితే కాదు, ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ కూడా... ఐ.ఎ.ఎస్సే కాదండోయ్, మంచి కార్టూనిస్టు కూడా!

***1971***లో ఢిల్లీలో జె.ఎన్.యు.లో స్టూడెంట్‌గా వున్నప్పటి నుంచీ కార్టూన్ల మీద ఆసక్తి పెరిగింది. యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎన్నికల సందర్భంగా బి. పి. ఆచార్య గీసిన కార్టూన్లు బాగా పాపులర్ అయ్యాయి.

నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌లో ఐ.ఎ.ఎస్. ప్రొబేషనర్‌గా వున్నపుడు ***Massori Misscellany*** శీర్షికతో ప్రతిరోజూ కార్టూన్లు గీసే వారు. ఈ కార్టూన్లన్నీ తర్వాత ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్ అసోసియేషన్‌లో ప్రదర్శితమై అనేక ప్రశంసలు పొందాయి.


***1978***లో ఉత్కళ్ యూనివర్సిటీ నుంచి 'బెస్ట్ డిబేటర్'గా ఛాన్సలర్స్ కప్ అవార్డు అందుకున్నారు.

ప్రతీ న్యూ ఇయర్‌కు గ్రీటింగ్ కార్డుల బదులు వెరైటీగా కార్టూన్ గ్రీటింగ్స్ గీసి పంపడం ఆచార్యగారి ప్రత్యేకత.

ప్రస్తుతం సమాచార శాఖలో స్పెషల్ కమిషనర్‌గా పనిచేస్తున్న బి. పి. ఆచార్యగారి బెస్ట్ కార్టూన్స్‌లో కొన్ని ఇవి...




తలఎత్తి నిటారుగా ఉండండి. అయినా మీకు నిచ్చెనలు లభించవచ్చు. పాముల బారిన పడక పోవచ్చు.




ఈ ప్రపంచపు గందరగోళాల మధ్య 'సృజనాత్మకతకు కొంచెం తావిద్దాం!
- ఓ బ్యూరోక్రాట్ ఆశ



ఇతరులవి కూలదోయకుండానే మన విజయ సౌధాలు నిర్మించుకుందాం...

# నవ్వు అంటే...

రష్యన్ మూలం :
**వ్లాదిమీర్ ప్రాప్**

స్వేచ్ఛానువాదం:
**కె. ఎస్. రెడ్డి**



మానసిక స్పందనను బట్టి నవ్వును ప్రధానంగా ఆరు రకాలుగా వర్గీకరించవచ్చు. వీటన్నింటినీ ఇటు సౌందర్యాత్మకమైనవిగాను, అటు సౌందర్యేతరమైనవిగాను పరిగణించవచ్చు. నవ్వు రకాల సంఖ్యను ఇంకా పెంచవచ్చు కూడ. ఉదాహరణకు పిచ్చి నవ్వు – Hysterical laughter! ఈ నవ్వు గురించి శరీర ధర్మాన్ని అధ్యయనం చేసే శాస్త్రవేత్తలకు, వైద్యులకు, బాగా తెలుసు. The Duelలో ఎకోవ్ ఈ నవ్వును ఎంత అద్భుతంగా, ఎంత నైపుణ్యంతో అభివర్ణించారు! ఆయన కళా కౌశలానికి ఆయన గొప్ప రచయిత కావడం ఒక్కటే కారణంకాదు, ఆయన చేయి తిరిగిన వైద్యుడు కావడం కూడా కారణమే. పూర్తిగా శరీర ధర్మంపై ఆధారపడిన మరో నవ్వు గిలిగింతలవల్ల కలిగేది. ఈ రెండురకాల నవ్వులూ సౌందర్యేతరమైనవి. వీటిని కళాత్మకంగా వ్యక్తీకరించవచ్చు, వర్ణించవచ్చు, కానీ నవ్వును పుట్టించే కళాసాధనాలుగా ఇవి పనిచేయవు.

మానసిక ప్రతిస్పందన ప్రాతిపదికగా చేసిన నవ్వుల వర్గీకరణ పరిపూర్ణమైనదని చెప్పలేము. అన్ని రకాల నవ్వులనూ ఈ ఆరురకాల కింద వర్గీకరించడమూ సాధ్యం కాకపోవచ్చు. నవ్వులన్నింటినీ వర్గీకరించి జాబితాను ఇంతపొడవున సాగదీయడానికి ఇది సందర్భం కాదు. హాస్యరసంతో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ముడిపడివున్న నవ్వుల గురించి మాత్రమే ఇప్పుడు చర్చించదల్చుకున్నాం. ఇందుకు కొన్ని ప్రధానమైన నవ్వుల గురించి తెలుసుకుంటే చాలు.

హాస్యరసంతో ఎగతాళిది విడదీయరాని బంధం. నిజ జీవితంలో, కళారంగాలలో ఎక్కువగా రాణించేది ఎగతాళి నుంచి పుట్టే నవ్వే. ఇది అత్యంత సహజసిద్ధమైన ప్రక్రియ కూడా. ఏదో ఒక వ్యవస్థలో లేక ఒక వ్యక్తిలో తప్పును పట్టుకుని ఎగతాళి చేయడంతో ఈ నవ్వు జనిస్తుంది. వివిధ సందర్భాలలో ఈ తరహా నవ్వుకు కారణమైన అంశాలన్నింటినీ గుదిగుచ్చి, విశ్లేషించినపుడు వీటన్నింటికీ ప్రాతిపదిక ఒకే విధంగా వున్నట్టు తేటతెల్లమవుతుంది. ఈ విశ్లేషణల ఆధారంగానే ఏకరూప హాస్య సిద్ధాంతాన్ని .రూపొందించగలిగాము. వివిధ శాఖల హాస్య సిద్ధాంతకర్తలు అస్పష్టమైన అవగాహనతో, పూర్తిగా సైద్ధాంతిక పరిభాషతో నవ్వును ఇప్పటికే చాలా రకాలుగా నిర్వచించారు. మేము అందుకు

విరుద్ధంగా వాస్తవాల అధ్యయనంతో నవ్వులను విశ్లేషించడం మొదలు పెట్టాము. ఈ అధ్యయనం హాస్యం స్వభావానికి సంబంధించి ప్రస్తుతం ఉన్న నిర్వచనాలలో ఏది ఒప్పో ఏది తప్పో తేటతెల్లం చేస్తుంది. కేవలం విమర్శలతో వివాదాలకు దిగడం మా వుద్దేశం కాదు. భిన్నమైన, నిర్మాణాత్మక నిర్వచనాలను ఇవ్వలేకపోతే వివాదాలవల్ల ఫలితం శూన్యం. హాస్యం స్వభావంపై ఇప్పటివరకు వచ్చిన నిర్వచనాలు, వాటిపై వచ్చిన విమర్శలు, అందులోని లోపాలను పరిశీలించకపోతే చేసిన తప్పులే మళ్ళీ మళ్ళీ చేస్తుంటాం.

ఏవి ఆమోదనీయమైనవి? ఏవి త్యజింపదగినవి?

రూపాని(Form)కి, సారాని(Content)కి మధ్య తలెత్తే వైరుధ్యం, కనిపించే దృశ్యాని(Phenomenon)కి, దాని అంతస్సారాని(Essence)కి మధ్య వుండే వైరుధ్యం హాస్యం పుట్టిస్తాయని చాలామంది హాస్య సిద్ధాంతకర్తలు చెబుతుంటారు. చెప్పిన తీరులో తేడావున్నా దాదాపు అందరి అభిప్రాయం కాస్త అటు ఇటుగా ఇదే. సౌందర్యశాస్త్రం పుట్టిన తొలినాళ్ళనాటి అభిప్రాయాలివి. ఇప్పటికీ అవే చలామణి కావడం గమనార్హం. ఈ సిద్ధాంతంలోని వాస్తవికతపై సహజంగానే ఆధునిక హాస్య పండితులు సందేహాలు వ్యక్తం చేశారు. ఉదాహరణకు, ఫొకెట్! వైరుధ్యమేకాదు 'రూపం, సారం ఐక్యత (Unity) కూడ హాస్యం పుట్టించగలవని' ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ వివాదాన్ని సరైన రీతిలో పరిష్కరించడానికి వైరుధ్యం ఎక్కడ వుందో ముందు గుర్తించాలి. హాస్య రచనలనే పరిశీలిద్దాం. గొగోల్ రాసిన Government Inspectorలోగానీ, షేక్స్పియర్, మోలియర్, గోల్డోని రాసిన హాస్య రచనలలోగానీ, ఇంతెందుకు ఇతరేతర ఏ హాస్య రచనలోగానీ రూపానికి, సారానికి మధ్య వైరుధ్యం ఎక్కడుంది? వాటిలో రూపం, సారం మధ్య ఐక్యత కనిపిస్తుంది. గొగోల్ తాను చెప్పదల్చుకున్న విషయాన్ని (సారం), హాస్య 'రూపం'లో చెప్పారు. రచయిత ఎంత నిపుణుడయితే రూపం, సారం మధ్య అంతగా సంధి పొసగుతుంది. రూపం, సారం అన్నవి ఎక్కువగా కళా రూపాలకు మాత్రమే వర్తించే భావనలు. Phenomenon, Essence అన్న భావనలు అంతకుమించి విస్తృతార్థం కలిగినవి. దృశ్యాన్ని ఆవరించివుండే


నమ్మకానికి మారు పేరైన నిర్దోష్ ఫైనాన్స్ గ్రూప్ నుండి
దాదాపు బ్యాంకు వడ్డీ రేటుకే బంగారంపై ఋణాన్ని పొందండి



మా ప్రత్యేకతలు

తక్షణ సేవ : 1,00,000 మరియు అంతకంటే ఎక్కువ రూపాయల ఋణాన్ని కూడా కేవలం 15ని॥లలోపే పొందండి
పూర్తి భద్రత : కంపెనీ వారి సొంత స్ట్రాంగ్ రూమ్ నందలి లాకర్‌లలో సురక్షితంగా వస్తువులు భద్రపరచబడతాయి.
భీమా సౌకర్యము : కుదువపెట్టిన వస్తువులు పూర్తిగా జనరల్ ఇన్సూరెన్సు స్కీమ్ క్రింద సంరక్షింపబడతాయి.
తక్షణమే వస్తువుల విడుదల : ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించిన వెంటనే వస్తువులు విడుదల చేయబడతాయి.

మా ఇతర సేవలు

❑ చిట్స్ ❑ గ్రూప్ సేవింగ్స్ స్కీమ్స్ ❑ డెయిలీ డిపాజిట్స్ ❑ ఫిక్సెడ్ డిపాజిట్స్

Nirdosh Finance Group

కమాండ్ ఆఫీస్ : 6-2-1011, నిర్దోష్ భవన్, ఖైరతాబాద్, హైదరాబాద్ -4
ఫోన్ : 3314440, 3394792
❑ అబిడ్స్ ఫోన్ : 234103 ❑ చార్మినార్ ఫోన్ : 4576010

వడ్డీ రేటు
నెలకు 2%
మాత్రమే

ప్రపంచం, జీవితంలోని సమస్త వస్తుప్రపంచం వీటి పరిధిలోకి వస్తాయి. అందువల్ల ఇది కళారూపాలకు వర్తించదు. ఇది కళల్లో కనిపించని నిజజీవితం తాలూకు భావన. ఈ వాదనను అంగీకరించడానికిగానీ, తిరస్కరించడానికిగానీ నిజజీవితంలో జనాన్ని నవ్వించే ఏదేని ఘటనను ఉదాహరణగా తీసుకోవచ్చు - ఒక మనిషి కాగితపు సంచిలో గుడ్లు తీసుకెళుతుంటాడు. అది మధ్యలో చిరిగి గుడ్లన్నీ కిందపడి పగిలిపోతాయి. ఆ దృశ్యాన్ని చూస్తున్నవారంతా నవ్వుతారు. ఇంకా ఇటువంటి ఉదాహరణలు ఎన్నయినా చెప్పవచ్చు. ఇందులో కనిపించే 'దృశ్యం' ఏమిటి? 'అంతస్సారం' ఏమిటి అందువల్ల జీవితంలో హాస్యం ప్రభావాన్ని వర్ణించడానికి ఈ సిద్ధాంతం చెల్లుబాటు కాజాలదు.

ఇంకొందరు నవ్వు స్వభావాన్ని నిమ్నోన్నతాలు, వాస్తవాదర్శాలు, అధమోత్తమాల వైరుధ్యంగా కూడ అభివర్ణించారు. ఈ వైరుధ్యం నవ్వు స్వభావాన్ని ఏ విధంగానూ వ్యక్తీకరించలేదు. నవ్వు ఔన్నత్యానికి, ఉత్తమగుణానికి, ఆదర్శానికి విరుద్ధమైనది కాదు. ఒక మనిషి గుడ్లు పగులగొట్టుకోవడం లేక ఒక లావుపాటి మనిషి గడపలో పట్టక ఇరుక్కుపోవడం నైచ్యమైన విషయాలేమీ కావు.

నవ్వు వీటికి భిన్నమైనది. పోనీ వైరుధ్యం నవ్వించే విషయం (Object)లో గాక నవ్వేవాడి(Subject)లో వుంటుందా? ఈ సందేహాన్ని పెద్దగా కష్టపడనక లేకుండానే కొట్టి పారేయవచ్చు. మనిషి తనలో తాను నవ్వుకునే ఘటనలు చాలా చూస్తుంటాం. ఇందులో Object, Subject రెండూ ఒకటే. ఇటువంటి సందర్భాలలో నవ్వు పుట్టించే వైరుధ్యమేదీ మనకు కనిపించదు.

ఇటు నవ్వే విషయంలోనూ, అటు నవ్వేవాడిలోనూగాక వాటి అంతస్సంబంధం (Interrelation)లో మరోరకమైన వైరుధ్యం వుంటుంది. నవ్వును పుట్టించే వైరుధ్యం నవ్వులోనే వుంటుంది. హాస్యం సహసంబంధ భావన అంటారు. ఫిషర్. అది నిజం. వైరుధ్యాన్ని ఈ తరహాలో అర్థం చేసుకునేట్టయితే నవ్వు పుట్టించడానికి కావలసిన మొదటి నియమం ఏమంటే, నవ్వేవారికి ఏది సహజం, ఏది అసహజం, ఏది తప్పు, ఏది ఒప్పు, ఏది నైతికం,


APMDC

BREAKING NEW GROUNDS...

APMDC, having completed four decades, now has a new Corporate Vision of exploring mineral wealth in the State of Andhra Pradesh in a Joint / Assisted sector partnership with National and International Organisations.

...for excellent opportunities

**APMDC is presently working on :**

Gold :
Diamond :
Jewellery Park

Heavy Mineral
Beach Sands :
Bauxite :
Barytes
Low Grade
Iron Ore :
Asbestos :
Ball Clay
Industrial Park

Marble :
Granite :
Decorative Park

**APMDC** - With its redefined role determined to exploit mineral wealth of A.P. with Joint venture participation.

**APMDC** - *Guide and partner in exploring mineral wealth of A.P.*

ANDHRA PRADESH MINERAL DEVELOPMENT CORPORATION
8-3-945, IInd Floor, Pancom Business Centre, Ameerpet, Hyderaabad - 500 016, INDIA.
Phones : 293153, 293154, 293155 Fax : 040-293152, Telex : 0425-8138, E-Mail : apmdc@hd1.vsnl.net.in

ఏది అనైతికం - ఇంకా స్పష్టంగా చెప్పాలంటే మానవ స్వభావంలోని ఉత్కృష్ట లక్షణాలపై స్పష్టమైన అవగాహన వుండాలి. ఇవి కలిగి వుండడంలో అధమోత్తమాల ప్రసక్తి లేదు. కేవలం సద్వర్తనకు (Decency) సంబంధించిన సహజాతం ఇది. నైతిక విలువలపట్ల నమ్మకం లేని వాళ్ళు, మొండిఘటాలు, మందబుద్ధులు, నిర్దయులు నవ్వలేకపోవడానికి కారణం ఇదే. ఇక రెండవ నియమం, ఈ విలువలపై అవగాహన వుండడమే కాదు, మన చుట్టూ వుండే ప్రపంచంలో సద్వర్తనకు విరుద్ధంగా జరిగే లోపాలను గుర్తించగలగాలి. ఇంకాస్పష్టంగా చెప్పాలంటే మన రోజువారీ జీవితంలో జరిగే కొన్ని లోపాలను

> "ఇంతగా నవ్వించే కళాకారులు నిజ జీవితంలో నిత్యం నవ్వుతూ వుండగలుగుతున్నారా? వారు చాలా సందర్భాలలో ముభావంగా, నిర్లిప్తంగా, వేదనా భరితంగా కనిపించడం పరిపాటి"

గుర్తించగలిగితే, అవి నవ్వును పుట్టిస్తాయి. ఈ రెండు నియమాలకు మధ్య వైరుధ్యం వుండడం ఇంకా ప్రధానమైన నియమం. నవ్వు లేక హాస్యం పుట్టడానికి ఇదే ప్రాతిపదిక.

నీచమైన, అల్పమైన విషయాల నుంచి, 'తప్పుల' నుంచి నవ్వు జనిస్తుందని హాస్య సిద్ధాంతకర్తలు చెప్పింది కొంతవరకు నిజమే. కానీ ఈ 'తప్పుల' అధ్యయనంలో చివరగా తేలేదేమంటే వీటిని కేవలం ఆత్మిక లేక నైతిక ప్రవర్తనకు సంబంధించిన 'లోపాలు'గా కుదించవచ్చు. వీటిని భావావేశాలు, నైతిక ప్రవర్తన, ఇష్టాయిష్టాలు, ఆలోచనలకు సంబంధించిన 'లోపాలు'గా పరిగణించవచ్చు. ఒక మనిషిలో భౌతికంగా మనకు కనిపించే లోపాలు ఆ మనిషి ఆంతరంగిక భావ ప్రపంచానికి సంబంధించిన లోపాల వ్యక్తీకరణగా భావించాలి. ఇవి మానవ సహజమైన వర్తనకు విరుద్ధంగా వుండడం గమనిస్తాం... లోపాలు లేని వ్యక్తిత్వం నవ్వును పుట్టించలేకపోవచ్చు. 'పరిపూర్ణత్వం ఏదైనా నవ్వును పుట్టించలేదు' అని బ్రాండిజ్ సిద్ధాంతీకరించింది ఈ అవగాహనతోనే.

సద్వర్తనలోని వైరుధ్యం అన్నిసార్లు నవ్వును పుట్టించలేకపోవచ్చు కూడా. మానవ లోపాలు మనకు చాలా సందర్భాలలో ఎదురవుతాయి. కొన్నిసార్లు అవి మనను నవ్వించలేవు. పైగా తీవ్రంగా గాయపరుస్తాయి లేక విస్మయాన్ని కలిగిస్తాయి. ఈ లోపాలు తీవ్రమైనవి, నేరస్వభావం కలిగినవి, విద్వేషపూరితమైనవి కానప్పుడు మాత్రమే నవ్వును పుట్టిస్తాయని గమనించాలి. మన నిత్యజీవితంలో స్థాయీ భేదం కలిగిన వివిధ రకాల లోపాలను చూస్తాం. అన్నిసార్లూ నవ్వురాదు. ఎందుకు? నవ్వును పుట్టించే కారణాలను, పరిస్థితులను మరింత సమగ్రంగా, నిర్దుష్టంగా నిర్వచించడం అవసరం.

## నవ్వు ఎపుడు వస్తుంది?

ఒక మనిషి ఆత్మిక జీవితానికి సంబంధించిన ముసుగు అకస్మాత్తుగా తొలగిపోయినప్పుడు ఎగతాళిగా మనకు నవ్వు వస్తుంది. నైతిక విలువలు, అంతర్బుద్ధి, మేధోచర్యలకు సంబంధించిన లోపాలు బయటపడినపుడు ఈ నవ్వు జనిస్తుంది. కొన్ని లోపాలు స్పష్టంగా కనిపిస్తుంటాయి. వీటిని ప్రత్యేకంగా వ్యక్తీకరించవలసిన అవసరం లేదు. చిన్న చిన్న అబద్ధాలు, భార్యా విధేయత్వం, తెలివితక్కువతనం, అతకని అబద్ధం, అర్భక నిర్ణయాలు అట్టే నవ్వు పుట్టిస్తాయి. మరికొన్నింటిని కమేడియన్ ప్రత్యేకంగా వ్యక్తీకరించవలసి వుంటుంది. మనిషిలోని దివాళాకోరుతనాన్ని, లోపాలను ముసుగుతీసి చూపించవలసి వుంటుంది. వీటిని ఎంత గొప్పగా వ్యక్తీకరిస్తే కమేడియన్ అంతగా రాణిస్తాడు. ఈ అధ్యయాన్ని బట్టి హాస్య సిద్ధాంతాన్ని కింది విధంగా స్పష్టీకరించవచ్చు. మనం ఒక వ్యక్తిలో చేసే ఉన్నత లక్షణాలను వున్నట్టుండి ఏదైనా ఆత్మిక లోపం కప్పేసినట్టు భౌతికంగా కనిపిస్తే మనకు నవ్వు జనిస్తుంది.

ఎగతాళి నవ్వు ప్రధానంగా భౌతిక లోపాలకు సంబంధించినది. కళాకారుడు నైతిక, ఆధ్యాత్మిక, సామాజిక దృక్పథం నుంచి తాను ఖండించదలుచుకున్న వ్యక్తికి భౌతిక లోపాలను ఆపాదించి మనకు నవ్వు పుట్టిస్తాడు. భౌతిక లోపాలు ఒక మనిషిలోని బోలుతనాన్ని వ్యక్తం చేస్తాయి. ఇవన్నీ ప్రధానంగా నైతికపరమైనవి. ఇదికాక పూర్తిగా భౌతిక లక్షణాలపై ఆధారపడిన

నవ్వు కూడా వుంటుంది. ప్రతి మనిషికి సహజసిద్ధమైన భౌతిక సద్వర్తన ఒకటి వుంటుంది. ఆ వ్యక్తి అందుకు విరుద్ధంగా ప్రవర్తించినపుడు చూసేవారికి నవ్వు వస్తుంది. అందమైనవి, సమరస స్వభావం కలిగినవి ఎప్పుడూ నవ్వును పుట్టించలేవు.

భౌతిక లోపాలు, అల్పమైన ఆత్మిక లోపాలు రెండూ నవ్వును పుట్టిస్తాయి. వీటిని మిళితం చేయడంలో కళాకారుడు ప్రదర్శించే నిపుణత ఇంకా బ్రహ్మాండంగా నవ్విస్తుంది. ఆత్మిక అల్పత్వాన్ని భౌతికంగా వ్యక్తీకరించగలిగితే అది అపరిమిత హాస్యాన్ని పుట్టిస్తుంది. ఒక మనిషి గురించిన మన అంచనాకు భిన్నంగా అతడు కనిపించినపుడు, దీనిని ఒక కళారూపంలో బంధించి ప్రదర్శించినపుడు మనకు నవ్వు వస్తుంది. ఇది నవ్వుకు కారణమైన వ్యక్తి మానసిక 'లోపాన్ని' తెలియజేస్తుంది. ఒక మనిషి తనకు ఏ గొప్ప లేకపోయినా అన్ని గొప్పలు తనవే అని చెప్పుకుంటున్నపుడు ఆ విషయం మనకు అకస్మాత్తుగా తెలిసినపుడు ఒక్కసారిగా పగలబడి నవ్వుతాం. ఇది ఆ వ్యక్తి మానసిక బలహీనతకు సంబంధించిన లక్షణం. హాస్యం ఆత్మిక ప్రతిస్పందనల పర్యవసానం అని దీనివల్ల స్పష్టపడుతున్నది.

ఇక మనిషిమేధో జీవితం హాస్యానికి ఎలా కారణమవుతుందన్నది పరిశీలించడం అవసరం. మనం మెదడుకు ఎంత విలువనిస్తామో దాని బలహీనతను, బోలుతనాన్ని అంతగా ఖండిస్తాం, ఎగతాళి చేస్తాం. మేధావులు పొరపాటున, తెలివి తక్కువ తనంతో చేసే పనులు కూడ మనకు నవ్వును తెప్పిస్తాయి. అంత గొప్ప వ్యక్తులు ఇంతగా పొరపాటు పడడం మనను నవ్విస్తుంది. ఆ క్షణాన ఆ మేధావి గొప్పతనం మనం పరిగణనలోకి తీసుకోం. వివిధ దేశాల జానపదాల్లో ఇటువంటి ఘటనలు, కథలు కొల్లలు. అర్థమనస్కంగా చేసే చర్యలు, మతిమరపు, ఉత్తుత్త ఆర్భాటాలు, మూర్ఖత్వంతో చేసే - ఉదాహరణకు, కూర్చున్న కొమ్మను నరుక్కోవడం - పనులు నవ్వును పుట్టిస్తాయి. జీవితంలో, కళల్లో హాస్యం జనించడానికి కారణమైన అంశాలన్నింటినీ పరిశీలించడం సాధ్యం కాకపోవచ్చు. ఇప్పటివరకు పరిశీలించిన ఉదాహరణలు, చర్చించిన అంశాల ఆధారంగా ఒక నియమం లేక సూత్రం రాబట్టవచ్చు.

ఈ నవ్వులన్నింటిలో సర్వసాధారణంగా కనిపించే మరో లక్షణం - ఆకస్మికత. ఎదుటివారిలో లోపాలను కానీ, వికల విన్యాసాలనుగానీ అనుకోకుండా, ఆకస్మికంగా గుర్తించగలిగినపుడు మాత్రమే పగలబడి నవ్వుతాం. పొడుపుకథలు


120 సంవత్సరాల పైగా చరిత్ర కల ఎస్.బి.ఐ.
5000 సంవత్సరాల పురాతన నాగరికతకు
వందనాలు సమర్పిస్తోంది.



నాటి బ్యాంకింగ్ నేటి బ్యాంకింగ్

భారతీయ స్టేట్ బ్యాంక్

50వ భారత స్వాతంత్ర్య
వార్షికోత్సవాలు

ఇంటర్‌నెట్‌లో ఎస్.బి.ఐ.ని సందర్శించండి http:/www.sbi.co.in


మనను నవ్వించడానికి కారణం వాటిలో వుండే అనూహ్యమైన ముగింపు. అయితే అదే పొడుకు కథను ఒకటికి నాలుగు సార్లు వింటే అదేస్థాయిలో నవ్వు రాకపోవచ్చు.

ఎందుకంటే, అనూహ్యత, ఆకస్మికత వల్ల కలిగే ఆశ్చర్యం లోపించడం అందుకు కారణం. మొదటిసారి నవ్వు ఒక వెల్లువలా వస్తుంది. ఆ తర్వాత దాని తీవ్రత తగ్గిపోతుంది. 'ఏదైనా పెద్ద సస్పెన్స్ కాస్తా అకస్మాత్తుగా ఏమీలేదని తేలిపోతే నవ్వు జనిస్తుందంటా'డు కాంట్. 'ఒక భావనకు, దాని ఖండనకు మధ్య అకస్మాత్తుగా తలెత్తే వైరుధ్యం ఫలితం నవ్వు' అంటారు షోపనార్. ఏదైనా పరిశీలన పదేపదే పునరావృతమైతే నవ్వురాదు. నిజానికి, ఏదైనా ఒక హాస్య సన్నివేశాన్ని పదేపదే చూస్తే నవ్వు రావచ్చు కానీ మొదటిసారి వచ్చినంత తీవ్రస్థాయిలో నవ్వురాదు. చిన్నగా, సన్నగా మాత్రమే నవ్వగలుగుతాం. అది హాస్యనటుని నైపుణ్యంపై ఆధారపడి వుంటుంది. ఇటువంటి నవ్వులో సౌందర్యాత్మక ఆనందం వుంటుంది. అదే మొరటైన, రసహీనమైన సన్నివేశమైతే ఒకసారి నవ్వించవచ్చు. రెండవసారి నవ్వించలేదు సరికదా బోర్ కొడుతుంది.

## ఎంతకాలం నవ్వుతాం

ఏదైనా నవ్వు ఎంతకాలం వుంటుందన్నది మరో చర్చనీయాంశం. అనూహ్యతవల్ల పుట్టే నవ్వు ఎంతవేగంగా వస్తుందో అంతే వేగంగా ఆగిపోతుంది. ఒక హాస్య సన్నివేశం చాలా సేపు కొనసాగవచ్చు. అది మంచి హాస్య సన్నివేశమయితే తరచుగా, అలలుఅలలుగా, సన్నగా నవ్వించవచ్చు కానీ చివరిదాకా నిరవధికంగా నవ్వించే అవకాశం లేదు. నవ్వు ఎంతసేపు వుండాలి, వుంటుందన్న విషయంపై ఎటువంటి నియమాలు లేవు. అది వ్యక్తిగత స్వభావాల మీద ఆధారపడి వుంటుంది. ఇది కొంత కళాకారుల శక్తి సామర్థ్యాలపై కూడ ఆధారపడి వుంటుంది. ఎక్కడ ఎత్తుకుని ఎక్కడ దించాలో, విరుపులు, పొడుపులు ఎలా ప్రదర్శించాలో తెలిసిన కళాకారుడు జనాన్ని రంజింపజేయగలడు. నవ్వు ఎక్కువ సేపు నిలవదు, చిరునవ్వు మాత్రం చాలా సేపు కొనసాగవచ్చు.

నవ్వు కలిగించే ఆనందం స్వభావాన్ని కూడ ఇక్కడ చర్చించడం అవసరం. ఆనందాన్ని కలిగించడంలో ఎగతాళి వల్ల కలిగే నవ్వుకు, ఇతర నవ్వులకు తేడా వుంది. ఇతరులలోని లోపాలను ఎత్తిచూపి నవ్వడంలో 'అతనికన్న నేను గొప్ప' అన్న భావన వుంటుందంటాడు హాబ్స్. నవ్వే వాడి ఆనందానికి కారణం ఆ అహమే అంటారాయన. హాబ్స్ మాత్రమే కాదు చెర్నిషేవ్‌స్కీ కూడా 'తెలివితక్కువ వాళ్ళను ఎగతాళి చేయడం ద్వారా... అదే సమయంలో నేను అతనికన్న గొప్ప అని భావిస్తాను. ఆ నవ్వు గర్వాన్ని పెంచుతుంది' అంటారు. తెలివైనవారు తెలివితక్కువ వారిని ఎగతాళి చేస్తారు. తెలివితక్కువ వారు కూడా తమకన్నా తెలివైన వారిని ఎగతాళి చేయవచ్చు. కానీ ఇందులో ఔచిత్యలోపం స్పష్టం. సద్వర్తనకు సంబంధించిన సహజాతం మనిషిలో ఔచిత్యాన్ని కాపాడుతుంది. దుర్మార్గులు శిక్షింపబడితే మనం సంతృప్తిని, ఆనందాన్ని వ్యక్తం చేస్తాం. న్యాయం పట్ల మనకు వుండే దృష్టి మనకు ఆనందాన్నిస్తుంది. హాస్యం, తద్వారా జనించే నవ్వు మనిషి అంతరంగంలోని ఉద్రిక్తతను సడలింపజేస్తుంది.



జీవితంలో పెరిగిన ఆనందమయ భావన శారీరక ప్రతిస్పందన రూపంలో నవ్వుగా బయటపడుతుంది. ఎగతాళి నవ్వు నైతిక విజయ సూచన అయితే, ఇతర నవ్వులు ఆనందమయ జీవితం ప్రసాదించేవి. చాలా సందర్భాలలో ఇవి కలిసే వుంటాయి. ఎప్పుడూ విజయం సాధించినవాడే నవ్వుతాడు ఓడిపోయినవాడు కాడు. ఈ నవ్వులకు భిన్నమైనది ప్రతినాయక పాత్రల వికటాట్టహాసం. ఇది సామూహిక నైతిక వర్తనకు విరుద్ధమైనది. ఒక సమూహంపై ఆ వ్యక్తి విజయానికి చిహ్నం ఆ నవ్వు. అది సమూహంలో విస్మయాన్ని, దిగ్భ్రాంతిని కలిగిస్తుంది.

ఇక హాస్యనటులుహాస్య కళాకారుల స్వభావం – నవ్వు ఆనందాన్ని ఇవ్వడమేకాదు జీవన శక్తులను మేల్కొల్పి, ప్రతికూల శక్తులపై మన విజయహాసాన్ని ప్రతిఫలింప జేస్తుంది. కానీ ఇంతగా నవ్వించే కళాకారులు నిజజీవితంలో నిత్యం నవ్వుతూ వుండగలుగుతున్నారా? లేదు. వారు చాలా సందర్భాలలో ముభావంగా, నిర్లిప్తంగా, వేదనాభరితంగా కనిపించడం పరిపాటి. ఇది అందరు హాస్య కళాకారుల విషయంలో నిజం కాకపోవచ్చు. కానీ ఎక్కువగా తారసపడేది మాత్రం ఇదే. ★

నానాకూతలు

స్కూల్లో చేర్పాను
మావాడిని
ఇప్పుడు నాతల తాకట్టులో




ఓపక్షిపిల్ల
ఆశ్చర్యంగా చూస్తోంది
విమానంకేసి
ఇదేం పక్షి అని!



అది కోటి ఓల్టుల
బల్బుకాదు
ఆయన సూర్యుడు



ఓకోయిల
తచ్చాడుతోంది
ఏదో అడగాలని
ఇళయరాజా ఇంటివద్ద



ఆత్మహత్య
చేసుకుందామనుకున్నా
ఎక్కుదామంటే
రైలు రాదేం?

— లేపాక్షి


# ఖాదీ మరియు గ్రామోద్యోగ కమీషన్

**రాష్ట్ర కార్యాలయము : గాంధీ భవన్ : నాంపల్లి : హైదరాబాద్**

**స్వర్ణోత్సవ సంబరాలు - జాతిపిత మహాత్మాగాంధీ జయంతి మరియు ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవము సందర్భంగా**

## 30 శాతం రిబేటు ఖాదీ వస్త్రములపై

**I. ప్రత్యేక స్వర్ణోత్సవ సంవత్సరము రిబేటు :**
(15-8-97 నుండి 14-8-98 వరకు మొత్తము 365 రోజులు)

| | |
|---|---|
| 1) నూలు వస్త్రాలు | 15 శాతం |
| 2) శిల్కు వస్త్రాలు (రీల్డు/స్పన్) | 15 శాతం |
| 3) ఉన్ని వస్త్రాలు | 15 శాతం |
| 4) పాలీ వస్త్రాలు | 15 శాతం |

II. పైన ఉదహరించిన 15% ప్రత్యేక స్వర్ణోత్సవ సంవత్సరము **రిబేటుతో పాటు 1997-98వ** సంవత్సరములో 10% **అదనపు ప్రత్యేక రిబేటు 90రోజుల పాటు** ఈ క్రింద తెలియచేసిన విధముగా ఇవ్వబడును.

| | |
|---|---|
| 1) 2-10-97 నుండి 9-11-97 వరకు | అదనపు 10శాతం |
| 2) 16-12-97 నుండి 21-1-98 వరకు | అదనపు 10శాతం |
| 3) 23-2-98 నుండి 31-3-98 వరకు | అదనపు 10శాతం |

నూలు వస్త్రాలు, శిల్కు వస్త్రాలు (రీల్డు, స్పన్) మరియు పాలీ వస్త్రాలపై ఇవ్వబడును.

4) అదేవిధముగా, ఉన్ని వస్త్రాలపై **3-11-97 నుండి 17-2-98 వరకు అదనపు 10శాతం రిబేటు ఇవ్వబడును.**

5) ఖాదీ సంస్థలద్వారా అన్నిరకముల వస్త్రములపై, పైన తెలియజేసిన 90 రోజులకుగాను **5%** రిబేటు కూడా ఇచ్చుటకు ఖాదీ మరియు గ్రామోద్యోగ కమీషన్‌వారు అనుమతించినారు.

**III. గ్రామీణ ఉపాధి కల్పనా పథకం ఎంపిక చేయబడిన జిల్లాలు :**
1. కర్నూలు, 2. ఆదిలాబాద్, 3. మహబూబ్‌నగర్, 4. కరీంనగర్, 5. ప్రకాశం, 6. శ్రీకాకుళం, 7. తూర్పుగోదావరి.
ఉపాధి లక్ష్యం : ప్రతి జిల్లాలో 10,000 వృత్తి పనివారు.

**IV. పునర్ వ్యవస్థీకరింపబడిన ప్రజా పంపిణీ వ్యవస్థ ఎంపిక చేయబడిన బ్లాకులు :**
1. అచ్చంపేట (మహబూబ్‌నగర్ జిల్లా), 2. ఇబ్రహీంపట్నం (రంగారెడ్డి జిల్లా), 3. మహబూబాబాద్ (వరంగల్ జిల్లా), 4. మదనపల్లి (చిత్తూరు జిల్లా), 5. పులివెందుల (కడప జిల్లా), 6. మడకశిర (అనంతపురం జిల్లా), 7. కనిగిరి (ప్రకాశం జిల్లా), 8. పోలవరం (పశ్చిమ గోదావరి జిల్లా), 9. పాడేరు (విశాఖపట్నం జిల్లా), 10. కాశీబుగ్గ (శ్రీకాకుళం జిల్లా)
**ఉపాధి లక్ష్యం :** ప్రతి బ్లాకులో 1,000 వృత్తి పనివారు

**V. మన రాష్ట్రంలో సాధించిన ప్రగతి :**

| | ఖాదీ | గ్రామీణ పరిశ్రమలు |
|---|---|---|
| 1) ఉత్పాదన | రూ. 27 కోట్లు | రూ.176.08 కోట్లు |
| 2) అమ్మకం | రూ. 16.30 కోట్లు | రూ. 175.95 కోట్లు |
| 3) ఉపాధి | 34,000 మంది | 3.19 లక్షలమంది |
| 4) జీవన భృతి | రూ. 11.73 కోట్లు | రూ. 73.52 కోట్లు |

5) రాష్ట్రంలో నిర్మించిన బయోగ్యాస్ ప్లాంట్లు : 33,377
6) రాష్ట్రంలో నిర్మించిన పొగలేని పొయ్యిలు : 4,48,540.
7) రాష్ట్రంలో నిర్మించిన కమ్యూనిటీ బయోగ్యాస్ ప్లాంట్లు : 27

**VI. గుర్తింపబడిన పరిశ్రములు :** ఖాదీ, శిల్కు, ఉన్ని, పాలీవస్త్ర మరియు గ్రామీణ కుటీర పరిశ్రమలు.

**VII. ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రములు స్థాపించుటకు సూచనలు :**
1. జనాభా పరిమితి : 20,000 మించని గ్రామాలు
2. ఉపాధి కల్పనకు పెట్టుబడి పరిమితి ప్రతి ఒక్కరికి : రూ. 50,000/-చొప్పున

**VIII. స్కీము వివరములు :**

| | వ్యక్తులకు | సంస్థలకు |
|---|---|---|
| **ప్రాజెక్టు పరిమితి** | రూ. 10.00 లక్షలు | రూ. 25.00లక్షలు |
| **ఎ) స్వంత పెట్టుబడి** | | |
| 1. జనరల్ | 10% | 10% |
| 2. మహిళలు, షె.కు., షె.తె. మాజీ సైనికోద్యోగులు మరియు అల్ప సంఖ్యాక వర్గములు | 5% | 5% |

**బి) మార్జిన్ మని క్రింద కె.వి.ఐ.సి (KVIC) వడ్డీ లేని ఋణము :**
ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమీషన్ ముందుగానే మార్జిన్ మనీ పైకమును ప్రతి బ్యాంకుయొక్క నిర్ధారిత కార్యాలయంలో లేదా బ్యాంకు ద్వారా నియమించబడిన నోడల్ శాఖలలో కే.వి.ఐ.సి. పేరిట పొదుపుఖాతాలో జమచేసింది. ఋణం ఇచ్చిన నాటినుండి రెండేళ్ళ గడువు తరువాత ఈ మొత్తం బ్యాంకులో ఋణ గ్రహీతల అప్పుఖాతాలో సర్దుబాటు చేయదానికి ఉపయోగపడుతుంది.

| | వ్యక్తులకు | సంస్థలకు |
|---|---|---|
| **ఋణము** | | |
| **1) రూ. 10 లక్షల వరకు** | | |
| ఎ) జనరల్ | 25% | 25% |
| బి) మహిళలు, షె.కు., షె.తె. మున్నగువారు | 30% | 30% |
| **2) రూ. 10లక్షలకు పైన రూ. 25 లక్షలకు లోపు :** | - | 10% |
| సి) బ్యాంకు ఋణము మొత్తం | 65% | 65% |
| డి) బ్యాంకు ఋణముపై వడ్డీ రేటు | 14.15% | 14.15% |
| ఇ) ఋణ కాలము | 4-7 సం. | 4-7సం. |
| ఎఫ్) Moratorium | 1 సం. | 1 సం. |
| జి) వడ్డీ చెల్లింపు | ప్రతి 3 నెలలకు | ప్రతి 3 నెలలకు |

★ ఖాదీ మరియు గ్రామోద్యోగ కమీషన్ వారి షరతులకు లోబడి... విజయవంతంగా నిర్వహింపబడిన పథకములకు, ఖాదీ మరియు గ్రామోద్యోగ కమీషన్ (KVIC) పైన తెలిపిన మార్జిన్ మనీని, గ్రాంటుగా మార్చబడే వసతి కలదు.

**IX. ఉచిత శిక్షణ :** అభ్యర్థులకు శిక్షణా కాలములో ఉచిత వసతితో పాటు రూ.350/- నుండి రూ. 450/- వరకు స్టైఫండ్, రానుపోనూ చార్జీలు ఇవ్వబడును.


**X. సాంకేతిక సహకారము :** పైన తెలుపబడిన గ్రామీణ పరిశ్రమల స్థాపనకు ఉచిత సాంకేతిక సహకారము అందజేయబడును.

**XI. మార్కెటింగ్ సహకారము :** ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తుల అమ్మకమునకు సంబంధించి ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సంస్థల ద్వారా సహాయ సహకారములు అందజేయబడును.

**XII. రాయితీలు :**
i) ఆదాయపు పన్ను, కేంద్ర వాణిజ్య ఎక్సైజ్ పన్నుల పూర్తి మినహాయింపు
ii) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాణిజ్య పన్ను - పాక్షిక మినహాయింపు
iii) Interest Subsidy Eligibility Certificates పొందిన సంస్థలకు వడ్డీ రాయితీ

**(ఆ. వెంకటనారాయణ)**
రాష్ట్ర సంచాలకులు


**కృషితో నాస్తి దుర్భిక్షం**




# 'నాకీ హీస్ట్'లో కార్టూన్ సందడి

బెల్జియంలో ప్రతీ ఏడా జరిగే కార్టూన్ ఫెస్టివల్ 'కార్టూన్ కళ'ని కాపాడే ప్రయత్నం చేస్తూంది. బెల్జియంలోని నాకి హీస్ట్‌లో జరిగే ఈ అంతర్జాతీయ కార్టూన్ ఎగ్జిబిషన్‌కి ప్రపంచం నలు మూలల నుంచి వేలాది కార్టూనిస్టులు తమ కార్టూన్లు పంపిస్తారు.

ఈ నాకిహీస్ట్ ఇంటర్నేషనల్









కార్టూన్ ఫెస్టివల్ గత **35** ఏళ్ళుగా క్రమం తప్పకుండా జరుగుతోంది. ఈ పోటీకి వచ్చిన కార్టూన్లలో అత్యుత్తమంగా సెలక్టయిన కార్టూన్లకు 'గోల్డెన్ హేట్', 'సిల్వర్ హేట్' లాంటి గౌరవ పురస్కారాలు లభిస్తాయి.

ఈసారి ఈ కార్టూన్ ఫెస్టివల్‌కి **12** మంది ప్రముఖ కార్టూనిస్టులతో సెలక్టు కమిటీని, **26** మంది సభ్యులతో అంతర్జాతీయ జ్యూరీని ఏర్పాటు చేశారు. ఈ జ్యూరీలో ఈసారి మన తెలుగు కార్టూనిస్టు జయదేవ్‌గారు సభ్యులుగా వుండడం అంతర్జాతీయ స్థాయిలో తెలుగు కార్టూనిస్టుకు దక్కిన గుర్తింపు.


**35**వ నాకిహీస్ట్ ఇంటర్నేషనల్ కార్టూన్ ఫెస్టివ్ **1996**కి సెలక్టయిన కొన్ని అత్యుత్తమ కార్టూన్లు ఇవి.






WERNER ROLLOW, DE











LOUIS POSTRUZIN, AUSTRALIE

PAVEL BOTEZATU, ROEMENIE









BERNDT A. SKOTT, DUITSL

# ఇలస్ట్రేటెడ్ కార్టూనిస్ట్

## సుభాని

డెక్కన్ క్రానికల్ దినపత్రికలో పొలిటికల్ కార్టూన్లు గీస్తున్న సుభాని అంతకు ముందు కథలకు, సీరియల్స్‌కి చక్కని బొమ్మలు గీసేవారు. ఆర్టిస్టు నుంచి కార్టూనిస్టుగా ప్రమోట్ అయి కార్టూన్లను కూడా ఇల్లస్ట్రేషన్స్‌గా తీర్చిదిద్ది, వాటిని హ్యూమర్‌లో ముంచి పాఠకులకు పంచుతున్నారు.








ఈరోజు అసలే దసరా! బయటకెళ్ళకండి. దుష్టశక్తులను దహనం చేస్తున్నారు.




లంచాలు లేవు, స్కాంలు లేవు చీలికలు లేవు.. రాజకీయ నాయకులమై వుండి ఇక మనం చేసేదేమిటి!




ఓహ్! ఇది జైన్ నివేదిక!






ఇలాంటి ఇల్లులే ఇంకా కొన్ని ఏర్పాటు చేస్తారా నాన్నా!




ఓ మంచిమాట చెప్పనా! నేను సిగరెట్ తాగడం మానేశా!..


# ఎస్.వి. క్లినిక్ & రీసెర్చ్ సెంటర్

(సెక్స్ సమస్యల పరిష్కార కేంద్రం,
పిల్లలు లేనివారికి ప్రత్యేక చికిత్స)



**డా. కంభంపాటి స్వయం ప్రకాష్** ఎం.డి.( ఆయుర్వేద )

(అమెరికాలో ప్రొ. జాన్ మని వద్ద శిక్షణ పొందారు )

118-అమృతవిల్లే, యశోదా హాస్పటల్ ఎదురుగా,
రాజ్‌భవన్ రోడ్, సోమాజీగూడ, హైదరాబాద్-82
శుక్ర, శని, ఆది, సోమవారాలు
ఫోన్:3322884, ఫ్యాక్స్:3328854

ప్రతి మంగళవారం కేరాఫ్ కల్పాఫార్మా
41-3-23, కృష్ణలంక, బియ్యం కొట్ల బజార్ సెంటర్ వద్ద,
విజయవాడ, ఫోన్: 521761

ప్రతినెల 2వ, 4వ బుధ, గురువారాలు
71-బి, వినాయకనగర్ క్వార్టర్స్, హరేరామ హరేకృష్ణ మందిరం వెనుక, తిరుపతి. ఫోన్: 21966

ప్రతినెల 3వ బుధవారం
మెడికోవా, ఖమ్మం

## శరీరంలో శక్తికి! సంసారంలో అనురక్తికి!

మగవాళ్లకు మాత్రమే

కల్పాఫార్మావారి విశిష్ట ఉత్పాదన

**K K FORTE**





ఇతర విశిష్ట ఉత్పాదనలు మరియు
శాస్త్రీయ ఔషధములు
నవరత్న కల్ప స్వర్ణ భస్మముతో
**10caps Rs.100/-**
నవరత్న కల్ప (plain)
**10 caps Rs.20/-**
★ సిద్ధమకరధ్వజం
**3Grams Rs.650/-**
★ సువర్ణభస్మం 1GramRs.2,250/-
★ వసంత కుసుమాకరం
**20Pills Rs.100/-**

పై మందులు డాక్టర్‌గారి వద్ద కాని, డి.డి. లేదా ఎం. ఒ. ఈ క్రింది అడ్రసుకు పంపించిన మందులు పోస్టులో మీకు భద్రంగా చేరును.

**కల్పా ఫార్మా B.O. ప్లాట్ నెం.63, లలితా నగర్ కాలనీ, Near రామ్‌నగర్ గుండు, హైదరాబాద్-44.**

# మీట్ మిస్టర్ మహానగర్ కార్టూనిస్ట్



'మహానగర్' దినపత్రిక కోసం ప్రతీ సాయంత్రం బొంబాయి పాఠకులు ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. ఎందుకంటే శివసేన మీద కూడి ధైర్యంగా వార్తలు రాసే ప్రాంతీయ పత్రిక అదొక్కటే అక్కడ. అదిగో అలాంటి పత్రికలో కార్టూన్లు వేస్తుంటారు ప్రశాంత్ కులకర్ణి. ప్రశాంత్ లైన్ చాలా సింపుల్‌గా వుండి ఐడియాలు బావుంటాయి.

భారతీయ కార్టూనిస్టుల ఇంటర్వ్యూలతో ఓ పుస్తకం తెచ్చే ప్రయత్నంలో దేశమంతా తిరుగుతూ, కార్టూనిస్టులందరినీ, కలుస్తూ కొన్ని నెలల క్రితం హైదరాబాద్ వచ్చి ఇక్కడి కార్టూనిస్టులను ఇంటర్వ్యూ చేశారు. ప్రశాంత్ గీసిన మరాఠీ కార్టూన్లు ఇవి.



నూతన ఆర్థిక విధానాలవల్ల కాలుష్యం తగ్గింది. ఒక్క ఏడాదిలోనే 23 పరిశ్రమలు మూతపడ్డాయి.




మీ ఇంట్లో ఎంతమంది వుంటారు? అని అడిగితే... మమ్మీ, డాడీ, టి.వి. అంటున్నాడు.



బోఫోర్స్ గుట్టును బయటపెట్టడం మా అంతిమ లక్ష్యం. ఇందుకోసం మా తండ్రిగారే కాదు... మా తాతగారు కూడా వాకౌట్ చేశారు.



ఆహార పొట్లాలన్నీ మీకు అందాయా లేదా? మేం కరువు ప్రాంతాలకు కూడా ఆహార పొట్లాలు వేయాల్సి వుంది!


# SBH NURTURES YOUR GROWTH, YEAR AFTER YEAR

## OUR DEPOSIT SCHEMES

- SRI VENKATESWARA NITYA ANNADAANA PATHAKAM
- SPECIAL TERM DEPOSITS
- DHANALAHARI SCHEME
- DHANASAGAR SCHEME
- VARIABLE DEPOSIT SCHEME
- CASH KEY SCHEME
- SHORT TERM AUTOMATICALLY RENEWABLE (STAR) DEPOSIT SCHEME
- SBH-STOCKINVEST
- NRE & FCNR ACCOUNT
- CONSUMER DURABLE SCHEME
- EDUCATION LOAN
- NON RESIDENT (NON REPATRIABLE) RUPEE DEPOSIT

Modern service like **ATM, Computer drafts, Single Window services** are also available.

स्टेट बैंक ऑफ हैदराबाद

**STATE BANK OF HYDERABAD**


GUNFOUNDRY, HYDERABAD - 500 001

गनफौन्ड्री, हैदराबाद - 500 001

*In the forefront of Service*

सेवा पथ में अग्रगामी




# ఒక కుంచె!


# వంద ఆర్టిస్టులు!!

కోనసీమలో ప్రముఖ చిత్రకారుడు శ్రీ ఆశీర్వాదంగారు. అమలాపురంలో ఆర్ట్ టీచర్‌గా పనిచేస్తూ ఎన్నో పత్రికల్లో కార్టూన్లు, పెయింటింగ్స్ వేశారు. ఆయిల్ కలర్స్‌లో చాలా పోర్ట్రయిట్స్ గీశారు. వీరి పెయింటింగ్స్ కొన్ని అమెరికా, ఇంగ్లండ్ వారు తీసుకొన్నారు.

డ్రాయింగ్స్ కాకుండా నఖ చిత్రాలు, ఫోటోగ్రఫీ, సబ్బులపై శిల్పాలు కూడా చేస్తారు. అనేక సాంస్కృతిక సంస్థల నుంచి సత్కారాలు పొందారు.

ఇవన్నీ ఇలా వుంచితే వందలాది చిత్రాలు గీయడమే కాకుండా తన శిష్యుల్లో దాదాపు వందమందిని ఆర్ట్ టీచర్లుగా తీర్చిదిద్ది రాష్ట్రం మీదికి వదిలారు. ఇది ఒక రకంగా ఆంధ్రాలోనే రికార్డు. ఇలాంటి రికార్డు సృష్టించి ఆశీర్వాదం గారు గీసిన కొన్ని కార్టూన్లు.



# ఓ అంటే ఓటు!

టింగ్... టింగ్... టింగ్...

"ఎలక్షన్లొచ్చాక ఏ ఓటరయినా ఆలోచనలో పడతాడు, మీరు మాత్రం...'

"ఎందుకూ... మనకు ముచ్చటగా మూడు పార్టీల అభ్యర్థులున్నారు కదా!"

"హు... మన అభ్యర్థులు మాణిక్యాలే. మట్టిలో మాణిక్యాలు. ఒకడేమో ఓటును వందలెక్కన కొనడానికి ట్రై చేస్తున్నాడు. రెండోవాడు ఎక్కడో బాంబు వేయడానికి బయలుదేరాడు. మూడోవాడు గెలిస్తే ప్రజలకు నరకం చూపిస్తాడు".



"ఆపు శకుంతలా ఆపు! మనం ఇప్పుడే వెళ్ళి ఇండిపెండెంట్‌కి ఓటు వేసి వద్దాం"

★ ★ ★

కూ...

"ఆకాశవాణి ఫలానా కేంద్రం. 'మనరంజని' కార్యక్రమంలో 'క్షణక్షణం' చిత్రంలోని పాట వినండి"

"కింగులా కనిపిస్తున్నాడు. మరి వంగివంగి దండాలెందుకు పెడుతున్నాడు... ఏమా సరదా? ఇష్షిష్షి... గమ్మత్తుగా లేదా... ఏమాసరదా?

"రాజైనా, రారాజైనా ఓటు వున్న మనముందు సలాం కొట్ట వలసిందే. ఈ ఓటు దెబ్బ తగిలిందంటే బోర్లా పడవలసిందే. ఓటే వుంటే, పరుగెత్తుకురాడా సీఎమ్మయినా–

ఓ అంటే... ఓటు! దొర్లుకుంటు వస్తుందే పార్లమెంటు సీటు!"

"తందత్తరదా తందత్తరదాదా తందత్తరదా తందత్తరదాదా తందత్తరదా"

* * *

"ఓయబ్బో... యమసభలా యమాగ వుంది. ఏమి మాయలోకమిది?"

"అచ్చ తెలుగులో 'అభిప్రాయం అచ్చువేయు ఇల్లు'. వేరేకప్పేసి మరో భాషలో 'పోలింగ్‌బూత్' అంటారు"

"ఛా".

"ఎస్! యూ హేవ్ పోల్ యువర్ ఓట్?"

"అయ్యయ్యో లేదే"

"వెల్కం సార్... వెల్కం లేడీ.. వి అర్ హేపీ యూ హేడ్ హియర్... వి సర్వ్ యు విత్ అవర్ ప్లెజర్"

"రెపరెపలాడే రంగుకాగితం ఏమిటది? దేవుళ్ళయినా దేవుళ్ళాడే అంత మహాత్మ్యం ఏముంది?"

"శ్రీ ఎలక్షన్ కమిషన్ స్వహస్తంతో సంతకం చేసిన పత్రం. 'ఎవరక్కడ' అంటే 'చిత్తం' అంటాయీ పార్టీలు మొత్తం. ఓటంటారు దీన్ని"

"థాంక్యూ సార్"

"ఓ అంటే... ఓటు. దొర్లుకుంటు వస్తుంది పార్లమెంటు సీటు"

"తందత్తరదా తందత్తరదాదా తందత్తరదా తందత్తరదాదా తందత్తరదా"

* * *

"వావ్... అయ్యయ్యో! ఇష్షిష్షి, ఐ కాంట్ బిలీవిట్... అయ్‌బాబోయ్ గదా ఇదీ, స్వర్గమేమో కదా ఇదీ.. వాహ్"

"ఓటుకున్న బలమిది, ప్రజల చేతికి పవరిది. ఓటు ముందు సీటైనా కండీషన్లో వుంటుంది. ఓటుంటే ప్రభుత్వమే ప్రజలవద్దకొస్తుంది. ఆలోచించి ఓటునువేసి, మంచివారికి సీటును ఇస్తే – సత్తా వున్న సర్కారొచ్చి తీరిపోవా కలలన్నీ"

"తందత్తరదా తందత్తరదాదా తందత్తరదా"

"తందత్తరదా తందత్తరదాదా తందత్తరదా"

"వావ్"

– మణికేశ్వరం


**Humour is the best system of Medicine**

***Dr. Gowds Cosmetic Hi-Tech Dental Hospital***

*Durga Enclave, Road No.12, Banjara Hills,*
*Hyderabad - 500 034.*
*Ph : 3326888, 3326777, Fax : 3326777*

"హే రాం!... ఇది నేను పుట్టిన దేశమేనా.. అసలు ఇది భారతదేశమేనా?"... అంటూ గాంధీజీ ఆశ్చర్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతూ అడిగారు.

"మీకెందుకొచ్చింది మహాత్మా.. ఆ డౌటు...?"

గాంధీజీ వెనుకే నడుస్తూ అడిగా.

"అటు చూడు బాబూ.. కోకాకోలా షాపులు, ఇటు పెప్సీ.. కెంటకీ ఫ్రైడ్ చికెన్ సెంటర్, రోడ్డు మీదేమో బెంజ్, సీలో కార్లు దూసుకుపోతున్నాయి.. అన్నీ బహుళజాతి సంస్థలే ! ఎక్కడ చూసినా విదేశీ సంస్కృతి.... ఇది ఇండియా ఎలా అవుతుంది ?" మళ్ళీ ఆశ్చర్యంగా అడిగారు.

నేను పకపక నవ్వుతూ... "ఇది ఇండియానే సార్... మీరొక్కసారి ఆ సెంటర్‌లో వున్న మీ విగ్రహాన్ని చూసుకోండి...." అంటూ నవ్వసాగాను.

గాంధీజీ తన విగ్రహాన్ని చూసి ఉలిక్కిపడ్డారు.

రేబాన్ కళ్ళజోడు, లోటో షూస్, జీ[illegible] చేతికి స్విస్ వాచీతో వున్న గాంధీజీ విగ్రహాన్ని చూసి ఖంగారుగా.

"హే రాం ! ఏమిటిది ? మేము చేసిన స్వదేశీ ఉద్యమాలు, క్విట్ ఇండియా పోరాటాలు ఏమయిపోయాయి...?"

"ఇప్పుడంతా తారుమారైంది తాతా ! ఇదంతా నూతన ఆర్థిక విధానం ఫలితం ! మీరు ఆనాడు 'క్విట్ ఇండియా' అంటే... ఇప్పుడు మీ వారసులు 'వెల్‌కం ఇండియా' అంటూ బహుళజాతి సంస్థలను ఆహ్వానిస్తున్నారు" అంటూ వివరించా

"హే...రాం!" గాంధీజీ మళ్ళీ దిగాలుగా నిట్టూర్చారు.

"హే... సుఖ్‌రాం!"

మా పక్క నుంచి మరో నిట్టూర్పు విన్పించింది

"వారెవరు ? బాబూ !"

"వాళ్ళు సి.బి.ఐ వాళ్ళు తాతా ! సుఖ్‌రాం అనే మాజీ కాంగ్రెస్ మంత్రి స్కాం కేసులో అరెస్టయ్యాడు. సి.బి.ఐ వాళ్ళకి నిజాలు చెప్పకుండా ఏడ్పిస్తున్నాడు. ... అందుకే వారలా నిట్టూర్చారు." అంటూ మొత్తం కాంగ్రెస్ పార్టీ పరిస్థితి వివరించా.

★ ★ ★

"నా ధర్మకర్తృత్వ సిద్ధాంతం 'ఏమైనా ఆచరిస్తున్నారా?'

అనుమానంగా అడిగారు గాంధీ.

"సంపన్నులు, నాయకులు తమ వద్ద నున్న సంపదకు ధర్మకర్తలుగా మాత్రమే వ్యవహరించాలని కదా మీరన్నారు.

ఈ సిద్ధాంతం కొంచెం మార్చి పేదవారి అణా, కానీ కూడా వాళ్ళే దోచుకుంటున్నారు. రకరకాల స్కాంలు చేసి ధనం కూడబెట్టుకుంటున్నారు. ఇలా మీ సిద్ధాంతాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నారు నేటి నాయకులు.'

ఈ లోపు కాన్వెంట్ పిల్లలు, మా పక్కనుంచే వెళ్ళసాగారు.

# థాంక్ గాడ్ (సే)!

"బాపూజీ ! మీకు పిల్లలంటే ఇష్టం కదా... ఈ కాలం పిల్లలు కాన్వెంట్ చదువుల వల్ల ఎంతో విజ్ఞానం సాధిస్తున్నారు.... తెలుసా?" అన్నాను పిల్లలను చూపిస్తూ... గాంధీజీ వారివైపు ముచ్చటగా చూడసాగారు.

ఓ చిట్టి పాపను పిలిచి "పాపా... ఈయనెవరో చెప్పుకో చూద్దాం" అన్నాను గాంధీని చూపిస్తూ.

"బెన్‌కింగ్ స్లే అంకుల్ !" అంటూ ఆ పాప వెళ్ళిపోయింది.

"ఆయనెవరు ?" గాంధీజీ బిత్తరపోతూ అడిగారు.

"గాంధీ సిన్మాలో నటించిన హీరో" అన్నాను తల వంచుకొని.

ఈలోపు పి.వి. నరసింహారావు ఆనందంగా గంతులు వేస్తూ వచ్చి గాంధీ మెడలో పూలదండ వేసి హుషారుగా ఈల వేసుకుంటూ వెళ్ళిపోయాడు.

"పి.వి. ఎందుకు అంత ఉత్సాహంగా ఉన్నారు ?" మెడలో దండ సర్దుకుంటూ అడిగారు.

"అదంతే తాతా.... సుప్రీంకోర్టులో వ్యక్తిగత హాజరు నుంచి పీవీకి మినహాయింపు ఇచ్చారు... అదీ సంబరం !' ' గాంధీ మళ్ళీ ఆశ్చర్యపోసాగారు.

☆ ☆ ☆

"కాంగ్రెస్‌లో మీకిష్టమైన నాయకుడు ఎవరు బాపూ?'

"పి.వి. నరసింహారావు'' గర్వంగా చెప్పారు బాపూజీ.

'పి.వి. నే ఎందుకు నచ్చారు ?''

"నా మనసును బాగా అర్థం చేసుకున్నది ఆయనొక్కడే కాబట్టి !''

"అది ఎలాగో చెప్పండి ప్లీజ్ ?''

"నల్లాలు రావట్లేదయ్యా నీళ్ళు దొరకటం కష్టం. కావాలంటే లిక్కర్ బాటిల్స్ వున్నాయి... కావాలా ?''

☆ ☆ ☆

గుజరాత్‌లో గాంధీజీతో కబుర్లాడుతూ వెళ్తుంటే రోడ్డు పక్కనే చెత్త కుప్పలోంచి మూలుగులు వినిపించ సాగాయి.



నేను 1947లోనే కాంగ్రెస్‌ను రద్దు చేయాలని చెప్పా... అపుడు నా మాట ఎవరూ పట్టించుకోలేదు. ఇంతకాలానికి పీవీ అందుకు రంగం సిద్ధం చేశారు. అందుకే అతనంటే ఇష్టం !''

☆ ☆ ☆

"మీకో గుడ్ న్యూస్ గాంధీజీ - మా రాష్ట్రంలో మద్య నిషేధం అమలు చేస్తున్నారు''.... ఆనందంగా చెప్పా.

"ఓహో... నేను కలలు కన్న రామరాజ్యం వచ్చేసిందన్న మాట... సరే దాహంగా వుంది నాయనా కొంచెం మంచినీళ్ళు కావాలి ?'' అన్నారు గాంధీజీ అలసటగా.

నేను వెంటనే పక్కనే వున్న ఇంటి తలుపు తట్టి మంచినీళ్ళు అడిగా.

"అక్కడేదో ఘోరం జరిగినట్టుంది చూడు బాబూ'

అక్కడికెళ్ళి చూస్తే చేతులు, కాళ్ళు బంధించబడి గాయాలతో ముక్కుతూ, మూలుగుతూ వున్న ఓ మానవా కారం కన్పించింది. ఆ దృశ్యాన్ని చూసి గాంధీజీ చలించి పోతూ "ఎవరు మీరు ఏమిటీ ఘోరం ?'' ఆందోళనగా అడిగారు.

"ఇదంతా ఇక్కడి రాజకీయ నాయకులు చేసిన ఘోరం తాతా ! నన్ను 'ప్రజాస్వామ్యం' అంటారు.''

''హేరాం! ఏమిటిదంతా ఎక్కడ చూసినా చెడే కన్పిస్తుంది! చెడువినకు, చెడు చూడకు, చెడు మాట్లాడకు అనే నా మూడు కోతుల సిద్ధాంతం ఏమై పోయింది?'' గాంధీజీ దిగాలు

పడిపోతూ అన్నారు.

''మరి మీరు 'చెడు చేయవద్దు' అని అనలేదు కదా బాపూజీ!'' అన్నాను.

☆ ☆ ☆

"నాథూరాం గాడ్సేపై మీ అభిప్రాయం ఏమిటి బాపూజీ?''

"గాడ్సేకి నేనెంతో ఋణపడి వున్నాను... గాడ్సే కనుక నన్ను చంపకపోతే.. ఈ దేశాన్ని చూసి రోజూ చచ్చేవాడిని ....'' నీరసంగా అన్నారు గాంధీ !

"అలా నిరాశ పడకండి... మీమీద ప్రేమతో ఈ దేశ ప్రజలు ప్రతీ వూళ్ళో కనీసం ఒక వీధికైనా మీ పేరు పెట్టుకున్నారు... రండి చూపిస్తా'' అంటూ పక్క వీధిలోకి తీసుకెళ్ళా.

మాకు ఎదురుగా వస్తున్న వ్యక్తిని ఆపి,

"ఈ వూళ్ళో గాంధీనగర్‌కి ఎటువైపు వెళ్ళాలి?''

అని అడిగా

"ఓహ్.... గాంధీనగర్‌కా... రండి చూపిస్తా'' అంటూ అతను పక్క వీధివైపు తీసుకెళ్ళాడు. గాంధీజీ వైపు గర్వంగా చూశాను. ఆయన బోసి నవ్వులు నవ్వుతూ నా వెనుకే వచ్చారు.

"ఇదిగో. మీకు గాంధీనగర్ కావాలన్నారు కదా... అటు చూడండి ఆ ఎదురుగా కన్పిస్తుంది ఇందిరాగాంధీ నగర్... దాని పక్క సందులోకి వెళ్తే రాజీవ్ గాంధీనగర్... దాని ఎదురుగా సంజయ్‌గాంధీ నగర్ వస్తుంది.... దాని కుడివైపు సోనియాగాంధీ నగర్... దాని ఎడమవైపు ప్రియాంక గాంధీ నగర్... దాన్ని దాటి వెళితే....

(ఆంధ్రజ్యోతి డైలీలో శ్యాంమోహన్ 'ఉంటయ్యా' (2-10-96))





We Thank the
MEDIA
who
UNDERLINED
OUR
TOWERING
PERFORMANCE

The Economic Times
Business Standard
The Financial Express
Business Line
The Hindu
The Pioneer
Asian Age
The Deccan Chronicle
Newstime
Eenadu
Vaartha
Andhra Jyothi
Andhra Bhoomi
Andhra Prabha
Praja Shakti
Visalandhra
Hindi Milap
Siasat
Munsif
Doordarshan
All India Radio
Siti cable
& many more...

# Andhra Bank at its best

Our Hyderabad Bureau

29 JUNE

ANDHRA Bank, with a network of 974 branches spread over 17 different states and two Union Territories, has put forward gratifying results for the year 1996-97. The net profit was at Rs 35.70 crore, against Rs 11.07 crore for the year before. The operating profit was at Rs 87.55 crore, against Rs 63.25 crore for the corresponding previous year. The bank's performance is at its best ever since its inception in 1923.

During the year the total business handled by the bank has crossed Rs 10,000 crore, according to the company's press release. The deposits grew by 18.84 per cent at Rs 7,091 crore, an increase by Rs 1,124 crore. The advances were at Rs 3,096 crore, of which the priority sector costituted Rs 1,161 crore. The credit/deposit ratio is at 44 per cent.

About Rs 365.68 crore was identified as non-performing assets (NPAs), as on March 1997. The percentage of NPAs to gross advances stood at Rs 11.81 per cent. During the year the bank received an additional capital contribution of Rs 165 crore from government of India. The bank's capital adequncy ratio improved at 12.05 per cent, against the requirement of 8 per cent.

The bank's credit card business was up 56 per cent, from Rs 301 crore to Rs 471 crore. The foreign exchange turnover under credit has also increased from Rs 153 crore to Rs 204 crore.

లాభాలబాటలో ఆంధ్రా బ్యాంకు

ఆంధ్రాబ్యాంక్ నికరలాభం రూ.36 కోట్లు

कुल कारोबार 10 हजार करोड़ तक जा पहुंचा

మూడురెట్లు పెరిగిన ఆంధ్రా బ్యాంక్ లాభాలు

మరింత మెరుగుపడిన ఆంధ్రా బ్యాంక్ పనితీరు

Andhra Bank trebles profit, to tap market

Andhra Bank records 322 pc increase in net profit

Andhra Bank net profit registers three-fold rise

# మహాఘోరతం

పాత్రికేయ

దుర్యోధనుడు, శకుని కల్సి యమా సీరియస్‌గా పేకాడుకుంటున్నారు. ఇంతలో దుశ్శాసనుడు అక్కడకు పరుగెత్తుకొచ్చాడు. చేతిలో సెల్యులార్ ఫోన్.

''అన్నయ్యా... అన్నయ్యా''

''ఏంటి తమ్మీ?''

''పాండవుల నుంచి ఫోనొచ్చింది''

''ఏందంట?''

''వాళ్లేదో మయసభ కట్టారంట. దాన్ని చూసి ఉడుక్కునేందుకు నిన్ను రమ్మన్నారు''

''పాండవులకు ఎంత అహంభావం! వాళ్లు మాత్రమే మయసభ కట్టారన్న గర్వమా? నేను చచ్చినా వెళ్లను... మామా నువ్వు ముక్కెయ్''

శకుని ఇంటర్‌ఫియరెన్స్

''ఇష్షిష్షి అల్లుడూ... నువ్వు మయసభకు వెళ్తున్నావ్ అంతే!!''

''మామా... అభిమానధనుడైన ఈ సుయోధనుడు మర్యాద లేనివాళ్ల పిలుపును మన్నించుటయా... హతవిధీ...''

''అని నువ్వు పెద్దగా అనరాదు... పరులు వినరాదు''

''అదికాదు మామా...''


''నువ్వింకేమీ మాట్లాడకు దుర్యోధనా. దుశ్శాసనా పాండవులకు ఫోన్‌చేసి అన్నయ్య మయసభను చూసేందుకు వస్తున్నాడని చెప్పు''.

★★★

దుర్యోధనుడు మయసభలో దిక్కులు చూస్తూ నడుస్తున్నాడు. ఎదురుగా అర్టి తొక్క కనిపించింది. ''దార్లో అర్టి తొక్కేంటెహె'' అనుకుని కాలితో అవతలికి నెట్టాడు దుర్యోధనుడు.

ఆశ్చర్యం... అది అర్టి తొక్కకాదు... ఆర్ట్ తొక్క.

''అయ్యారే... ఏమీ మయుని చిత్రకళా




చమత్కృతి'' అనుకున్న దుర్యోధనుడు, దార్లో కనిపించిన రియల్ అర్టితొక్కను ఆర్ట్ తొక్కనుకుని కసుక్కున తొక్కాడు.

''జర్రు.. దఢేల్... అబ్బా''

అదే సమయంలో టీవీలో అసెంబ్లీ కార్యక్రమాల ప్రత్యక్ష ప్రసారం చూస్తున్న ద్రౌపది ఫక్కున నవ్వింది.

దుర్యోధనుడు పడడానికి, ద్రౌపది నవ్వడానికి అస్సలు సంబంధం లేదు... ఒట్టు.

దుర్యోధనుడి గుండె రగిలింది. రగిలిన గుండెలో పగ మిగిలింది. వామ్మో!

★★★

బెల్జియం అద్దాన్ని భళ్లున పగులగొట్టాడు దుర్యోధనుడు.

శకుని ఎంట్రీ.

''ఇష్షిష్షి... పగిలిన అద్దం అంత ఈజీగా అతకదు అల్లుడూ''

''మరి, పగిలిన హృదయం ఈజీగా అతుకుతుందా మామా?''

''అద్దం అతకాలంటే ఫెవీకాల్ కావాలి... హృదయం అతకాలంటే ప్రతీకారం తీరాలి''

''ఏంటి మామా నువ్వు చెప్పేది?''

''అవునున్నర... నీకు జరిగిన అవమానానికి ప్రతీకారమే సరైన మందు. ఆ పాండవాధముల్ని పేకాటకు పిలువ్... సమ్మర్ కటింగ్ చేసి పంపుదాం''

''అటులనే మామా''

★★★

''ఇష్షిష్షి...షో''

''వామ్మో.. ఫుల్‌కౌంట్''

''ఇష్షిష్షి...షో''

''వామ్మో...ఫుల్‌కౌంట్''

★★★

పాండవులు పేకాటలో అరివీర భయంకరంగా ఓడిపోయారు. రాజ్యాన్ని, ఆస్తిపాస్తుల్ని, ఆఖరికి ద్రౌపదిని కూడా కోల్పోయారు. వనవాసం, అజ్ఞాతవాసం కూడా డిసైడైపోయాయి. ఇవేమీ తెలియని ద్రౌపది అంతఃపురంలో వడియాలు పెడుతోంది. పాండవులు దుర్యోధనుడి ఆస్థానంలో బిక్కుబిక్కుమంటూ కూర్చున్నారు.

దుర్యోధనుడి వికటాట్టహాసం.

''తమ్మీ...దుశ్శాసనా''

''ఏంటన్నయ్యా?''

''అంతఃపురంలో ఉన్న పాంచాలి పంచభర్తృకను జుట్టు పట్టుకుని ఈడ్చుకురా''

దుశ్శాశసుడు అంతఃపురంలోకి వెళ్లి చేతులు ఊపుకుంటూ వెనక్కు వచ్చాడు.

'ద్రౌపది బాబ్డ్ హెయిర్‌తో ఉందన్నయ్యా.. చేతికి పట్టుదొరకడం లేదు''

''అటులయిన చీర చెంగు పట్టుకుని ఈడ్చుకురా''

''అది కూడా కష్టం అన్నయ్యా... ద్రౌపది పంజాబీ డ్రస్ వేసుకుని ఉంది''

''అయితే ఓ పని చెయ్, ఆస్థానానికి పాతబట్టలకు స్టీల్ సామాన్ల అబ్బాయ్ వచ్చాడని చెప్పు''

దుశ్శాసనుడు ఆ విషయం ద్రౌపదితో చెప్పాడు. ద్రౌపది పాండవుల పంచెలన్నీ పట్టుకుని ఆస్థానంలోకి పరుగెత్తుకుంటూ వచ్చింది.

దుర్యోధనుడి వికాట్టాట హాసం నంబర్ టూ

''దుశ్శాసనా.. ద్రౌపది దుస్తుల్ని ఒలువ్''

''ఒలిచేందుకు నేను ఉల్లిపాయను కాను మిస్టర్ దుర్యోధనా''

దుశ్శాసనుడు కర్కశంగా ముందుకు దూకి చున్నీ పట్టుకు లాగాడు.

'ద్రౌపది 'హేకృష్ణా' అని అరిచింది. కృష్ణుడు వచ్చి ద్రౌపది తెచ్చిన పంచెల్ని ద్రౌపదికి చుట్టి ఆమెను రక్షించాడు.

పెద్దలు జోక్యం చేసుకుని పాండవుల్ని పంపించేశారు.

★★★

పాండవులు వన, అజ్ఞాతవాసాలు చేయాల్సిన టైం దగ్గర పడింది.

ధర్మరాజు కృష్ణుడిని ఇలా అడిగాడు. ''బావా కృష్ణా, వనవాసానికి ఊటీ, అజ్ఞాతవాసానికి అమెరికా వెళ్లాలనుకుంటున్నాం''

''ఎందుకు ధర్మనందనా, హైదరాబాద్ వెళ్తే వన, అజ్ఞాతవాసాలు రెండూ కలిసొస్తాయి కదా?''

''అదెలా కృష్ణా?''

''ప్రస్తుతం హైదరాబాద్ కాంక్రీట్ జంగిల్‌లా మారిపోయింది. అందువల్ల వనవాసానికి భేషుగ్గా పనికొస్తుంది''

''మరి అజ్ఞాతవాసమో?''

''హైదరాబాద్‌లో జనాలు ఎవరి గురించి వాళ్లు ఆలోచించుకుంటారే తప్ప, పక్కనాడిని అసలు పట్టించుకోరు. పక్కింటి వాళ్ల పేర్లు కూడా తెలియనివాళ్లు లక్షల మంది ఉంటారక్కడ. అంచేత, అజ్ఞాతవాసానికి అదే సరైన ప్లేసు''

''అయితే ఇప్పుడే హైదరాబాద్ బయల్దేరుతున్నాం.. భీమసేనా లగేజీ నెత్తికెత్తుకో''

★★★

వనవాసం ముగిసింది. అజ్ఞాతవాసం ప్రారంభమైంది.


పల్లె సీమలో పట్టణాలలో
పంట ఋణాలకు పలుఅవసరాలకు
అండగ నిలిచే "ఆప్‌కాబ్"
అందుబాటులో "ఆప్‌కాబ్"

మీ కలలు నిజంచేసే కల్పవృక్షం




"ఆప్‌కాబ్" అందిస్తున్న ఆకర్షణీయమైన పొదుపు పథకాలు :-

❏ అధిక వడ్డీనిచ్చే వివిధ టర్మ్ డిపాజిట్లు ❏ బాల సహాయ డిపాజిట్ పథకం. ❏ రికరింగ్ డిపాజిట్ పథకం. ❏ గృహలక్ష్మి డిపాజిట్ పథకం. ❏ పెన్షన్ డిపాజిట్ పథకం. ❏ వివాహ డిపాజిట్ పథకం. ❏ ఉన్నత విద్య పథకం. ❏ స్వర్ణఫల డిపాజిట్ పథకం ❏ నగదు సర్టిఫికెట్ పథకం. ❏ కరెంటు అకౌంట్. ❏ సేవింగ్ లకౌంట్.

ఋణ సౌకర్యాలు :-

❏ కార్ల కొనుగోలుకు రుణ సౌకర్యం. ❏ కంజ్యూమర్ డ్యూరబుల్ లోన్. ❏ బంగారు ఆభరణాల మీద రుణం.
❏ ఆటో ఫైనాన్స్. ❏ వర్తకులకు రుణం. ❏ క్లీన్ ఓవర్ డ్రాఫ్ట్.
❏ హౌసింగ్ ఫైనాన్స్

మరెన్నో ఆకర్షణీయమైన పథకాలు వివరాలకు మీ సమీప శాఖను లేదా హెడ్ ఆఫీస్‌ని నేడే సంప్రదించండి :

APCOB

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు లిమిటెడ్
(షెడ్యూల్డ్ బ్యాంకు)
ప్రధాన కార్యాలయం : ట్రూప్ బజార్, హైదరాబాద్.
ఫోన్ : 590281-88; ఫ్యాక్స్ : 040-594978.

ఓ రోజు ద్రౌపది భీముడి దగ్గరకు పరుగెత్తుకుంటూ వచ్చింది.

''ఏవండేవండీ...కీచకుడనేవాడు రోజూ నావెంటపడ్తూ విసిగిస్తున్నాడు. మీరు వాడ్ని సఫాచేయాలి''

''సరే, వాడ్ని ఈరోజు రాత్రికి నర్తనశాలకు రమ్మని చెప్పు. అక్కడ వాడ్ని ఖతమ్ చేస్తా''

ద్రౌపది కీచకుడితో భీముడు చెప్పమన్నట్టు చెప్పింది.

ఆ రాత్రి నర్తనశాలకు కీచకుడు వచ్చాడు. భీముడు మాత్రం ఫుల్‌మీల్స్ లాగించి గుర్రుపెట్టాడు. మర్నాటికి కీచకుడు మాత్రం రక్తం కక్కుకుని చచ్చిపడున్నాడు.

భీముడు ద్రౌపదిని అడిగాడు ''నేను రాకుండానే కీచకుడు ఎలా చచ్చాడు?''

''సింపుల్...మేకప్ లేకుండా కీచకుడికి కనిపించా''

★★★

వన, అజ్ఞాతవాసాలు ముగిశాయి. కృష్ణుడు రాయబారిగా కౌరవుల దగ్గరకు వెళ్లాడు.

''దుర్యోధనా...పాండవులకు అయిదు ఊళ్లయినా ఇవ్వవూ!''

''ఇవ్వను''

''ఇవ్వవా?''

''నేను ఇవ్వనుగాక ఇవ్వను. నీకు పాండవుల మీద ప్రేముంటే నీ నోట్లో ఉన్న భూగోళాన్ని ఇచ్చేయొచ్చుగా? నీ భూగోళం నీ నోట్లోనే ఉండాలి.. మేము మాత్రం అయిదు ఊళ్ళివ్వాలా? నెవ్వర్''

''అయితే కురుక్షేత్రం తప్పదు''

''థాంక్స్...వెళ్లిరా''

★★★

కృష్ణుడి పడకసీను. దుర్యోధనుడు ఫస్టు ఫస్టుగా వచ్చి కృష్ణుడి కాళ్లదగ్గర కూర్చున్నాడు. అర్జునుడు లేటుగా వచ్చి కృష్ణుడి తల దగ్గర కూర్చున్నాడు. కృష్ణుడు నిద్రలేచి తలవైపున వున్న అర్జునుడిని ప్రేమగా పలకరించాడు.

దుర్యోధనుడికి కోపమొచ్చింది. ''కృష్ణా! నీ కాళ్ల దగ్గర కూర్చున్న నన్ను చూడకుండా తలవైపు కూర్చున్న అర్జునుడిని ముందు చూశావు..కాళ్లదగ్గర కూర్చోవడమే నేను చేసిన నేరమా?''

''తల దగ్గర కూర్చున్న అర్జునుడు ఎంత వేదన అనుభవించాడో నాకు తెలుసు... అందుకే ముందుగా అర్జునుడిని అనుగ్రహించా''

''తల దగ్గర కూర్చుంటే వేదనా? అదెలా?''

''నేను ఆర్నెల్లకోసారి తలస్నానం చేస్తా. అటువంటి నా తలదగ్గర కూర్చోవాలంటే ఎంత వేదన అనుభవించాలో నాకు తెలుసు దుర్యోధనా..నాకు తెలుసు''

★★★

కురుక్షేత్రం హోరాహోరీగా సాగుతోంది. అర్జునుడు భీష్ముడిని అంపశయ్యపైకి ఎక్కించాడు. ముసలాయన ''దాహం...దాహం'' అంటున్నాడు.

అర్జునుడు బాణాన్ని నేలకేసి వదిలాడు భూమిలోంచి నీళ్లొచ్చి డైరెక్ట్‌గా భీష్ముడి నోట్లో పడ్డాయి. అర్జునుడు కృష్ణుడివైపు గర్వంగా లుక్కిచ్చి - ''నా బాణం పవర్ చూశావా బావా? గంగాదేవి కూడా నా బాణం కంట్రోల్లో ఉంటుంది'' అన్నాడు.

కృష్ణుడు ఫక్కున నవ్వి - '' ఆ నీళ్లు గంగా జలంకాదు. నువ్వు వదిలిన బాణం వాటర్ పైపుకి తగిలి నీళ్లొచ్చాయంతే అదేదో నీ గొప్పనుకుని మురిసిపోకు'' అన్నాడు.

★★★

కుంతీ - కర్ణ సంవాదం.

''బాబూ కర్ణా... కొంగుచాచి అడుగుతున్నా... నాకు పుత్రభిక్ష పెట్టు''

''భిక్షపెడుతున్నాగానీ, కొంగేంటమ్మా అలా చిరిగిపోయింది?

''ఇది గవర్నమెంటు సబ్సిడీ మీద ఇచ్చిన చీరబాబూ''

★★★

కర్ణార్జున ముఖాముఖీ యుద్ధం.

కర్ణుడి రథచక్రం టెలిఫోన్‌వాళ్లు తీసి వదిలేసిన గోతిలో ఇరుక్కుంది. కర్ణుడు చక్రం బయటకు తీస్తుండగా అర్జునుడు బాణం వదిలాడు.

★★★

కురుక్షేత్రం ముగిసింది. పాండవులకు రాజ్యం దక్కింది. పాండవులు ముసలాళ్లయిపోయాక హిమాలయాలకు బయల్దేరారు. హిమాలయాలపై నడుస్తున్న పాండవులు ఒక్కరొక్కరే టపటపా రాలిపోయారు. కారణం వాతావరణ కాలుష్యం!

- (ఇంకాలేదు)

"PEOPLE BUILDING TRANSPORTATION TO SERVE PEOPLE"

**Auto Coach Builders**

1-7-1061, Azamabad Industrial Area, Hyderabad-500 020 A.P.

Phone : 7616451, 7616000

# టీవీ రాజకీయ కార్టూన్లు


• తెలుగులో రాజకీయ కార్టూనిస్టులు తక్కువ. కార్టూన్ కళపై వచ్చిన పుస్తకాలు కూడా చాలా తక్కువ. ఇక రాజకీయ కార్టూన్లతో వచ్చిన పుస్తకాలు దాదాపు లేవనే చెప్పాలి.

విశాలాంధ్ర దినపత్రిక కార్టూనిస్టు టీవీ ( టి.వెంకట్రావు) ఇంత కాలానికి ఆలోటు తీర్చారు.


1962 నుంచి 1997 వరకూ గీసిన కార్టూన్లతో 'టీవీ రాజకీయ కార్టూన్‌లు' అనే పుస్తకాన్ని టీవీ గారు ప్రచురించారు.

దాదాపు 288 పేజీలున్న ఈ పుస్తకంలో కొన్ని వందల కార్టూన్లు వున్నాయి. ఇప్పటివరకూ జరిగిన చరిత్రను, రాజకీయ పరిణామాలను టీవీ తన కార్టూన్‌లలో వ్యంగ్యంగా రికార్డు చేశారు.

కార్టూనిస్టులకు, కార్టూన్ ' ఇష్టు'లకు ఈ పుస్తకం చాలా అవసరం'




15-8-1989





10-11-1989


టి.వి. రాజకీయ కార్టూన్లు
వెల : రూ. 100/-
ప్రతులకు : టి. వెంకట్రావ్
చిత్రసూత్ర ప్రచురణలు
రమణనగర్, విజయవాడ-10

## రివ్యూ


శ్యాంమోహన్
**కార్టూనిజం**




SYAM
MOHAN


రాజకీయ
పరిణామవాదం....
1947
1997

# స్మైల్ ప్లీజ్!



ఒక్కొక్క దేశానికి ఒక్కో భాష. ప్రజలకీ, ప్రజలకీ మధ్య దేశానికీ, దేశానికీ మధ్య భాష పెద్ద చైనా గోడలా తయ్యారైంది.

ఐతే కార్టూన్ గీతలకి ఎలాంటి సరిహద్దు రేఖలు లేవు.

ప్రపంచంలోని ఏడుపుల్లో ఏమైనా తేడాలు వుండొచ్చేమోకానీ నవ్వులు మాత్రం ఏ దేశంలోనైనా ఒక్కటే! అందుకే కార్టూన్‌ని అంతర్జాతీయ భాషగా ప్రకటిస్తున్నాం!

ఒకవైపు రాజకీయ కాలుష్యం, మరోవైపు వాతావరణ కాలుష్యంతో ఉక్కిరి బిక్కిరవుతూ బిజీ బిజీగా గజిబిజిగా బతికేస్తున్న మనం నవ్వటం మర్చిపోయే ప్రమాదం వుంది.

ఈ ప్రపంచంలో ప్రకృతి అంతరించిపోతున్నట్టే... నవ్వులు కూడా అంతరించిపోకుండా మనల్ని నవ్వించే కార్టూన్లని కాపాడుకోవడం కోసం విదేశాల్లో విశేషంగా కృషి జరుగుతోంది.

మనదేశంలో ఫిలిం ఫెస్టివల్స్ జరుపుకున్నంత సందడిగా అక్కడ కార్టూన్ ఫెస్టివల్స్ జరుగుతున్నాయి. ప్రపంచం నలుమూలల నుంచి ఉత్తమ కార్టూన్లు ఎన్నిక చేసి ఎగ్జిబిషన్లు పెట్టి అవార్డులు ప్రకటిస్తున్నారు.

మనం ఎలాగూ ఆ స్థాయిలో కార్టూన్ ఫెస్టివల్స్ జరపలేం. కనీసం ఆ కార్టూన్లు చూసి నవ్వుకోవచ్చుగా.. కానీ ఎలా?...

ఆలోచించగా ఈ 'స్మైల్' ఐడియా తట్టింది.

ప్రపంచ కార్టూన్ల ప్రత్యేక సంచికగా దీన్ని తీర్చిదిద్దాం.

ఆంధ్రజ్యోతి ఎడిటర్ ఐ. వెంకట్రావ్‌గారు మా ఆలోచన విని బావుందని భుజం తట్టి ప్రోత్సహించకపోతే – అసలీ 'స్మైల్' ఎవరికీ కనిపించి వుండేదికాదు.


సంపాదకవర్గంలో వుండి మాకు మార్గదర్శకత్వం వహించిన సీనియర్ సంపాదకులకు, అడగ్గానే అద్భుతమైన కవర్ కార్టూన్ వేసిచ్చిన బాపుగారికి, కార్టూన్లు పంపి సహకరించిన కార్టూనిస్ట్ మిత్రులకు కృతజ్ఞతలు!

ఈ పుస్తకంలోని కార్టూన్లు మిమ్మల్ని కడుపుబ్బ నవ్వించకపోయినా మీ ముఖాల మీద చిరునవ్వులు పూయిస్తాయి. ఆ నవ్వుల పరిమళం ప్రపంచమంతా వ్యాపిస్తుంది.

*The World Lasts Because It Laughs*

– శ్యాంమోహన్

SMILE '97



ప్రపంచ కార్టూన్ల ప్రత్యేక సంచిక